KANCHARLA
# మనసులో మాట

## రాయలసీమ

చిత్తూరు | అన్నమయ్య | అనంతపురం
కర్నూలు | కడప | నెల్లూరు

శనివారం 11 జూలై 2026 పేజీలు 16

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



05



### రుణాల పేరిట అక్రమ వసూళ్లు చేస్తేకఠిన చర్యలు

# జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

- అక్రమ వసూళ్లపై కలెక్టర్ హెచ్చరిక
- రుణాల పేరుతో మోసాలకు చెక్
- డబ్బు అడిగితే వెంటనే ఫిర్యాదు
- డీఆర్డీఏ కాల్ సెంటర్ ఏర్పాటు
- ఫిర్యాదులకు: 9390505066

**చిత్తూరు,జూలై10,(మనసు లో మాట):**

జిల్లాలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకు రుణాల పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడితే అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటన లో హెచ్చరించారు. జిల్లాలో కొన్ని మండలాల్లో ఇటీవల మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వ పథకాలు, బ్యాంకు లింకేజీలు, స్త్రీ నిధి, సిఐఎఫ్, వడ్డీ లేని రుణాలు, జీవనోపాధి యూనిట్లు మంజూరు చేయిస్తామని అక్రమంగా నగదు వసూలు చేస్తున్నట్లు జిల్లా అధికార యంత్రాంగం దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ , వెలుగు పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల బలోపేతం,

..మిగతా 2లో



### ఐఐఎస్ఈఆర్ తిరుపతిలో ఘనంగా

# 7వ వార్షికోత్సవం

- ఐఐఎస్ఈఆర్ తిరుపతిలో 7వ వార్షిక కాన్వొకేషన్ ఘనంగా నిర్వహించి, 2026 ఉత్తీర్ణులకు డిగ్రీ సర్టిఫికెట్లు అందజేశారు.
- ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు, వెండి పతకాలు ప్రదానం చేశారు.

**ఏర్పేడు, జూలై 10 (మనసులో మాట) :**

తిరుపతిలోని ఐఐఎస్ఈఆర్ (IISER)లో 7వ వార్షికోత్సవం సందర్భంగా కాన్వొకేషన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2026లో ఉత్తీర్ణులైన విద్యార్థినీ, విద్యార్థులకు ముఖ్య అతిథి నేషనల్ సెక్యూరిటీ అడ్వైజరీ బోర్డు మాజీ చైర్మన్ సతీష్ రెడ్డి, ఐఐఎస్ఈఆర్ డైరెక్టర్ డాక్టర్ శాంతను భట్టాచార్య చేతుల మీదుగా డిగ్రీ సర్టిఫికెట్లు అందజేశారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు, వెండి పతకాలు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ శాంతను భట్టాచార్య, మాజీ చైర్మన్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ, ఐఐఎస్ఈఆర్ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనా నైపుణ్యాలను పెంపొందించి ఉన్నత శిఖరాలకు చేర్చే సంస్థగా నిలుస్తోందని తెలిపారు.

## దేశ భాషలంటే తెలుగే లెస్స: రిజిస్ట్రార్ ఇంద్ర ప్రీత్ సింగ్ కోహ్లీ



13


10

## ప్రపంచ జనాభా దినోత్సవానికి పోస్టర్ల విడుదల

# రుణాల పేరిట అక్రమ వసూళ్లు చేస్తేకఠిన చర్యలు

**(మొదటి పేజీ తరువాయి)**

మహిళలఆర్థిక స్వావలంబన , జీవనోపాదుల పెంపు, ఉపాధి అవకాశాలు కల్పన, బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాల అమలు, మహిళా సాధికారత లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నట్లు కలెక్టర్ వివరించారు. అయితే జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో రుణాల పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఇలాంటి వారిని ఉపేక్షించేది లేదని, అటువంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు . ప్రభుత్వ పథకాల పేరుతో లేదా అధికారిక సేవల పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడినా ప్రయత్నించినా స్వయం సహాయక సంఘ



సభ్యులు సంబంధిత ఆధారాలతో జిల్లా కలెక్టర్ కు కానీ ,జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులకు నేరుగా గాని లేక రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం చిత్తూరు డీఆర్డీఏ లో ప్రత్యేకంగా కాల్ సెంటర్ ను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఫిర్యాదులను9390505066 నెంబర్ కు ఫోన్ చేసి తెలపాలని సూచించారు. స్వయం సహాయ సంఘ సభ్యులు ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రమ వసూళ్లకు లొంగొద్దని, ఎవరైనా నగదును డిమాండ్ చేస్తే వెంటనేww అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. సంఘాల్లోని మహిళలకు అర్హతను బట్టి ప్రత్యేక ప్రభుత్వ వ్యవస్థ ద్వారా రుణాలు పారదర్శకంగా మంజూరు చేస్తారన్న విషయాన్ని సంఘ సభ్యులు గుర్తించాలన్నారు. సభ్యులు పారదర్శకత, జవాబుదారితనం, అవినీతి రహిత వ్యవస్థ ను బలోపేతం చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ తెలిపారు.

## సజ్జల రామకృష్ణారెడ్డి తో బద్వేలు YSRCP అదనపు సమన్వయకర్త భేటీ

**బద్వేలు, మనసులో మాట,జూలై 10:**

YSR కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, పార్టీ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ని బద్వేలు నియోజకవర్గ YSRCP అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి శుక్రవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో బద్వేలు నియోజకవర్గంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, రాబోయే కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. నియోజకవర్గ ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాల



అమలు తీరుపై సజ్జల కి నల్లేరు విశ్వనాథ రెడ్డి వివరించారు. పార్టీ శ్రేణులను మరింత ఉత్తేజంగా పనిచేసేలా చూడాలని, ప్రజలకు వైసీపీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేరువ చేయాలని ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి దిశానిర్దేశం చేశారు.

## ప్రైవేట్ పాఠశాలలపై బెదిరింపులు, బలవంతపు వసూళ్లకు చెక్

- ఏఎస్పీ రవి మనోహరాచారి హెచ్చరిక.

**తిరుపతి ప్రతినిధి, జూలై 10 (మనసులో మాట) :**

ప్రైవేట్ పాఠశాలలపై బెదిరింపులు, బలవంతపు వసూళ్లకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తిరుపతి అదనపు పోలీసు సూపరింటెండెంట్ శ్రీ రవి మనోహరాచారి హెచ్చరించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ తిరుపతి జిల్లా శాఖ ప్రతినిధులు గురువారం ఏఎస్పీని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలలకు కొందరు వ్యక్తులు విద్యార్థి సంఘాలు, సామాజిక సంఘాలు, కుల సంఘాల పేరుతో వెళ్లి విరాళాలు, సంక్షేమ నిధులు, ప్రకటనలు తదితర పేర్లతో బలవంతంగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. డబ్బులు ఇవ్వకపోతే తప్పుడు ప్రచారం, నిరాధార ఫిర్యాదులు, ఆందోళనలు చేపడతామని బెదిరిస్తున్నారని ఏఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఘటనలకు సంబంధించిన వివరాలు, ఆధారాలను కూడా సమర్పించారు. వినతిపత్రంపై సానుకూలంగా స్పందించిన ఏఎస్పీ శ్రీ రవి మనోహరాచారి మాట్లాడుతూ, ప్రైవేట్




పాఠశాలలకు ఎవరైనా అనుమతి లేకుండా వెళ్లి డబ్బులు డిమాండ్ చేసినా, బెదిరింపులకు పాల్పడినా లేదా బలవంతపు వసూళ్లకు ప్రయత్నించినా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని అన్ని పాఠశాలల యాజమాన్యాలకు సూచించారు. ఇటువంటి ఫిర్యాదులపై పోలీసులు వెంటనే స్పందించి, సమగ్రంగా విచారణ జరిపి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. విద్యా సంస్థల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, విద్యాసంస్థల భద్రతకు జిల్లా పోలీసు శాఖ పూర్తి సహకారం అందిస్తుందని ఏఎస్పీ స్పష్టం చేశారు.ఏఎస్పీ సానుకూల స్పందనకు అప్పుస్మా తిరుపతి జిల్లా శాఖ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలు ఎలాంటి బెదిరింపులు, బలవంతపు వసూళ్లు లేకుండా ప్రశాంతంగా విద్యా కార్యక్రమాలు నిర్వహించేందుకు పోలీసు శాఖతో పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియలో డిజిటలైజేషన్ పూర్తి చేయండి – జేసీ గోవిందరావు



- -తిరుపతిలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ విధానాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్

**తిరుపతి ప్రతినిధి, జూలై 10 (మనసులో మాట)**

ఎస్ఐఆర్ ప్రక్రియలో డిజిటలైజేషన్ పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు ఆదేశించారు.ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తిరుపతి పట్టణంలో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ విధానాన్ని జాయింట్ కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జేసీ తిరుపతి పట్టణంలోని పోస్టల్ కాలనీ, కెన్నెడీ నగర్, బైరాగిపట్టెడ, దొడ్డాపురం వీధి పరిధిలోని పోలింగ్ స్టేషన్ల వారీగా ఉన్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. బీఎల్ఓలు, సూపర్‌వైజర్లకు దిశానిర్దేశం చేశారు. ఏఎస్డీ లిస్ట్ తయారీ, ఆన్‌లైన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితాలో దొర్లిన తప్పులను సరిచేయడంతో పాటు కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు, చిరునామా మార్పులు వంటి అంశాలను పారదర్శకంగా చేపట్టాలని సూచించారు.ప్రత్యేక సవరణ కార్యక్రమంలో నిర్లక్ష్యం వహించకుండా పూర్తి బాధ్యతతో పనిచేయాలని, ఎలాంటి ఫిర్యాదులకు తావు లేకుండా చూడాలని జేసీ గోవిందరావు స్పష్టం చేశారు.

## తిరుమలలో చోరీ కేసు ఛేదించిన టు టౌన్ పోలీసులు – నిందితుడు అరెస్ట్



**తిరుపతి ప్రతినిధి, జూలై 10 (మనసులో మాట)**

తిరుమల టు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన చోరీ కేసును పోలీసులు వేగంగా ఛేదించి, నిందితుడిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి రూ.60,000 నగదు స్వాధీనం చేసుకున్నారు.వివరాల్లోకి వెళితే, 0607 2026న జార్ఖండ్‌కు చెందిన ఒక భక్తుడు తన కుటుంబ సభ్యులతో శ్రీవారి దర్శనార్థం వచ్చి తిరుమలలోని ANC రూమ్ నెం.414Eలో బస చేశారు. రూమ్ లాక్ చేసి శ్రీవారి దర్శనానికి వెళ్లిన సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు కిటికీ ద్వారా ప్రవేశించి సుమారు రూ.95,000 నగదు చోరీ చేశారు. బాధితుడు టు టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తిరుపతి జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు క్రైమ్ నెం. 59/2026, U/s 305(a), 331(4) BNS కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాల ద్వారా ముద్దాయిని గుర్తించి, 09072026 సాయంత్రం తిరుమలలో అరెస్ట్ చేశారు.నిందితుడు ఉప్పు గోవర్ధన్, 25, తిరుపతి రూరల్ మండలానికి చెందినవాడు. నిందితుడు గత రెండు నెలల క్రితం తిరుమలలో శానిటేషన్ వర్కర్‌గా విధులు నిర్వహిస్తూ ఈ చోరీకి పాల్పడ్డాడు. ఇతడు గతంలో కూడా పలు దొంగతనం కేసులలో అరెస్టై విచారణ ఎదుర్కొంటున్నాడని పోలీసులు తెలిపారు.నిందితుడి వద్ద నుంచి రూ.60,000 నగదును పోలీసులు స్వాధీనం చేసుకుని, న్యాయస్థానంలో హాజరుపరిచారు.

మనసులోమాట

# మావిళ్లపాడు మోడల్ స్కూల్‌లో మధ్యాహ్న భోజన నాణ్యత పరిశీలన - తహసీల్దార్ రాజేంద్ర





**దొరవారిసత్రం, జులై 10 (మనసులో మాట):**

దొరవారిసత్రం ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న సంక్షేమ పథకాల పనితీరును స్వయంగా పరిశీలించేందుకు దొరవారిసత్రం మండల తహసీల్దార్ రాజేంద్ర శుక్రవారం మావిళ్లపాడు గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్‌ను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులు కూర్చుని భోజనం చేస్తున్న ప్రాంగణాన్ని సందర్శించి, వడ్డిస్తున్న ఆహార నాణ్యత, పరిశుభ్రతపై ఆరా తీశారు. వంట గదిలోని సామాగ్రి, నిల్వ విధానాన్ని పరిశీలించారు. తహసీల్దార్ రాజేంద్ర స్వయంగా విద్యార్థులతో కలిసి భోజనం రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి భోజనం రుచి, మెనూ, చదువు, తరగతి గదుల్లో సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.తదుపరి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలి గదిలో పాఠశాల రికార్డులు, విద్యార్థుల హాజరు శాతం, ఎన్రోల్‌మెంట్ వివరాలు, ఇతర పరిపాలనా అంశాలను సమీక్షించారు. పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన, ఉపాధ్యాయుల సమస్యలపై ఉపాధ్యాయ బృందంతో చర్చించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ రాజేంద్ర మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని క్షేత్ర స్థాయిలో పక్కాగా అమలు చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ మార్గదర్శకాలు పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం అందించాలని అధికారులు, ఉపాధ్యాయులకు సూచించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం



**పలమనేరు జూలై 10( మనసులో మాట ):**

పలమనేరు నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావాలన్న లక్ష్యంతో బైరెడ్డిపల్లికి చెందిన మహతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గంగవరం మండలంలోని సాయి బాలాజీ టవర్స్‌లో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య, కంటిపొర (క్యాటరాక్ట్) శస్త్రచికిత్స శిబిరాన్ని శుక్రవారం పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. చెన్నైకి చెందిన ప్రముఖ శంకర్ నేత్రాలయ వైద్య నిపుణులు అత్యాధునిక పరికరాలతో శిబిరంలో సేవలందిస్తుండగా, స్థానిక కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే శిబిరాన్ని పరిశీలించి వైద్యులతో మాట్లాడారు. రోగులకు నిర్వహిస్తున్న పరీక్షలు, అందిస్తున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఆరోగ్యమే మహాభాగ్యం అనే నానుడిని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. కంటి ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో తీవ్రమైన ఇబ్బందులు ఎదురయ్యే అవకాశముందని పేర్కొన్నారు. కంటి సమస్యలు ఉన్నవారు ఆర్థిక ఇబ్బందులు, దూర ప్రయాణాల కారణంగా చికిత్సను వాయిదా వేయకుండా, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు.. అనంతరం ఎమ్మెల్యే స్వయంగా కంటి పరీక్షలు చేయించుకొని, ప్రజలు కూడా ఎలాంటి అపోహలు లేకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహతి ఫౌండేషన్ నిర్వాహకులు నాగరాజు ,శ్రీధర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, దినకర్,శంకర్, శాంతి, రుక్మిణి, డాక్టర్ ఆకుల గజేంద్ర ప్రసాద్, ఆర్.వి. బాలాజీ, విష్ణువర్ధన్ రెడ్డి, పూల చైతన్య మోహన్, కిషోర్ గౌడ్, సోమశేఖర్ గౌడ్, కుట్టి, గిరి,ఖాజా, చాంద్ బాషా, శ్రీధర్, అరుణ్, మదన్, నదీమ్, వెంకటరమణ, నేత్రాలయ వైద్య బృందం, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దుర్గా ఫార్మసీని ప్రారంభించిన ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి



**పలమనేరు జూలై 10 ( మనసులో మాట) :**

పలమనేరు పట్టణంలోని లింగాయతి వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన దుర్గా (ప్రైవేట్) ఫార్మసీని స్థానిక శాసనసభ్యులు అమరనాథ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శుక్రవారం ప్రారంభించారు. ఫార్మసీ నిర్వాహకుల ఆహ్వానం మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి మాట్లాడుతూ..ఆరోగ్య సేవల్లో ఫార్మసీల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రజలకు నాణ్యమైన, ప్రమాణాలకు అనుగుణమైన మందులను అందుబాటు ధరల్లో అందించడం ప్రతి ఫార్మసీ బాధ్యత అని పేర్కొన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు అవసరమైన మందులు తక్కువ ధరలకు అందేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఫార్మసీ నిర్వాహకులు, వైద్య రంగానికి చెందిన ప్రముఖులు, స్థానికులు పాల్గొన్నారు.

# పట్టాదారు పాసపుస్తకాల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న కూరపాటి శంకర్ రెడ్డి




**సత్యవేడు జూలై 10(మనసులో మాట)**

సత్యవేడు నియోజకవర్గం పిచ్చాటూరు మండలం కేంద్రం దోర్రైవెల్ కల్యాణ మండపంలో ఈ రోజు నిర్వహించిన SIR కార్యక్రమంలో భాగంగా శంకర్ రెడ్డిని మర్యాద పూర్వకముగా కలిసిన చిలమత్తూరు టీడీపీ సినియర్ నాయకులు M.కృష్ణ మూర్తి రెడ్డి ఆయనకు శాలువాతో సత్కారించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వరదయ్యపాలెం మండల అధ్యక్షులు పిన్నమరెడ్డి యుగంధర్ రెడ్డి,క్లస్టర్ ఇంచార్జి లు నిర్మల్, మల్లీ నాయుడు మరియు సత్యవేడు నియోజకవర్గం కూటమి నాయకులు రమేష్ బాబు, నాగరాజు పాల్గొన్నారు. దోర్రై వెల్ కల్యాణమండపంలో నిర్వహించిన ఈ SIR కార్యక్రమంలో కూరపాటి శంకర్ రెడ్డు అతిధిగా పాల్గొనగా మాజీ ఎమ్మెల్యే హేమలత, మరియు పిచ్చాటూరు మండల నాయకులు పాల్గొని లబ్ది దారులకు పట్టా పాసు పుస్తకాలు అందజేశి అనంతరం ప్రజా సమస్యలపై చర్చించి, తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చెయ్యాలని అయన తెలుపుతూ ఓటర్ జాబితా సవరణ గురించి పార్టీ కార్యకర్తలకు వివరించారు, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరం సమిష్టిగా కృషి చేసి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని నిలబెట్టుకోవాలని కార్యకర్తలకు అయన పిలుపునిచ్చారు.

# శ్రీ వెంగమాంబ బ్రహ్మోత్సవాల విజయంపై అధికారులకు మేకపాటి కృతజ్ఞతలు



**నెల్లూరు జిల్లా బ్యూరో /దుత్తలూరు, జూలై 10 (మనసులో మాట)**

నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గంలోని దుత్తలూరు మండలం నర్రవాడ గ్రామంలో ఈ నెల 5 నుంచి 9వ తేదీ వరకు వైభవంగా నిర్వహించిన శ్రీ వెంగమాంబ పేరంటాలు తల్లి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసిన అధికారులకు, సిబ్బందికి, స్వచ్ఛంద సేవా సంస్థలకు, దాతలకు, మీడియా ప్రతినిధులకు భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బ్రహ్మోత్సవాల నిర్వహణలో ఉచిత అన్నదానం, మంచినీటి పంపిణీ, మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ చేసిన దాతల సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. అలాగే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు శాఖ, విద్యుత్ శాఖ, అగ్నిమాపక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, దేవాదాయ శాఖ, ఎక్సైజ్ శాఖ, రెవెన్యూ శాఖ, పంచాయతీ అధికారులు, సిబ్బంది సమన్వయంతో విశేషంగా పనిచేశారని కొనియాడారు. శ్రీ వెంగమాంబ పేరంటాలు తల్లి బ్రహ్మోత్సవాలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించడంలో దేవస్థానం వ్యవస్థాపక ప్రధాన ధర్మకర్త వేమూరు ముసలయ్య, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్‌తో పాటు దేవస్థానం సిబ్బంది విశేష కృషి చేశారని తెలిపారు. భక్తులకు అన్నప్రసాదం, పూజా ద్రవ్యాలు అందుబాటులో ఉంచడంతో పాటు శ్రీ వెంగమాంబ-గురువయ్య నాయుడు కళ్యాణోత్సవాన్ని కనులవిందుగా నిర్వహించి భక్తులను ఆకట్టుకున్నారని అన్నారు. బ్రహ్మోత్సవాల విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మేకపాటి మాల్యాద్రి నాయుడు పేర్కొన్నారు.

## తిరుమల శ్రీవారి అన్నదనానికి పలమనేరు నుండి 10 టన్నుల కూరగాయలు వితరణ



**పలమనేరు జూలై 10( మనసులో మాట):**

పలమనేరు నియోజకవర్గం నుండి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్య అన్నదాన ప్రసాద వితరణ కోసం పలమనేరు మార్కెట్ కమిటీ నుండి సంచార జాతుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు పూసల రవి ఆధ్వర్యంలో 10 టన్నుల కూరగాయలను వితరణగా అందించారు. ఈ సందర్భంగా లాయర్ రవి మాట్లాడుతూ....శ్రీవారి అన్న ప్రసాదానికి మనం అందించే ప్రతి వేలాదిమంది భక్తుల ఆకలి తీరుస్తుంది. లోక రక్షకుడైన శ్రీనివా సునికి సేవ చేసుకునే ఈ సువర్ణ అవకాశం దాతలు ఇటువంటి మంచి కార్యక్రమానికి సద్వినియోగం చేసుకోవాలని భక్తుల ఆకలి తీరుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో భాగ స్వాములు కావడం మన అందరి అదృష్ట మని పేర్కొన్నారు. అనంతరం వాహనానికి పూజలు నిర్వహించి రతాన్ని తరలించారు.

## ఈ నెల 11న మారెమ్మ దేవత ఎనిమిదవ వార్షికోత్సవ వేడుకలు



- మద్దిరేవుల అశోక్ కుమార్ రెడ్డి

**లక్కిరెడ్డిపల్లి ,10 జూలై ( మనసులోమాట):**

మండలంలోని మద్దిరేవుల గ్రామం వంకగడ్డ రాచపల్లి సమీపంలో వెలసిన శ్రీ శ్రీ మారెమ్మ దేవత 8వ వార్షికోత్సవం ను ఈ నెల 11న ఆలయ కమిటీ నిర్వహకులు, గ్రామస్తులు, భక్తుల నడుమ ఘనంగా నిర్వహించనున్న ట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు మద్దిరేవుల ఓబుల్ సుబ్బారెడ్డి, మద్దిరేవుల సురేంద్రనాథ రెడ్డి, మద్దిరేవుల రఘునాథ రెడ్డి, మద్దిరేవుల రమేష్ రెడ్డి, మద్దిరేవుల శంకర్ రెడ్డి, మద్దిరే వుల నరసింహ రెడ్డి, మద్దిరేవుల సంజీవరెడ్డి, మద్దిరేవుల అశోక్ రెడ్డి లు తెలిపారు. కుర్నూ తల అగ్రహారం కి చెందిన వెంకట్ నారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో ఉదయం వార్షికోత్సవ పూజలు, హోమం, ఉంజల్ సేవా కార్యక్రమా లను నిర్వహించడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం భక్తులకు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి మండలం లోని భక్తులు, మహిళలు, గ్రామస్తులు హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ నిర్వహాలు తెలిపారు. గురువారం మారెమ్మ దేవత అమ్మ వారి ఆలయం కు వెళ్లే రోడ్ మార్గం తో పాటు, ఆలయ చుట్టూ ప్ర క్కల ఉండే పరిసరాలను భక్తుల సౌకర్యార్థం ముందస్తుగా ఏర్పాట్లు చేయడం జరిగిందని కమిటీ నిర్వహకులు తెలిపారు. ఆలయమును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.ఈ కార్యా మనికి లక్కీరెడ్డిపల్లి ఏంపిపి మద్దిరేవుల సుదర్శ న్ రెడ్డి కుటుంబ సభ్యులు హాజరుకానున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మద్దిరేవుల చిన్న రంగా రెడ్డి,దిలీప్ రెడ్డి, రాము రెడ్డి, మదన్ మోహన్ రాజు, సుబ్బ రాజు, శ్రీనివాసులు, చక్రపాణి రెడ్డి, జగదీష్, భాస్కహార్ రెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, మద్దిరేవుల హరినాథ రెడ్డి, నాగేంద్ర, గ్రామస్తులు, తదిత రులు పాల్గొన్నారు.

# గుక్కెడు నీటి కోసం మహిళల ధర్నా

- గ్రద్దగుంట సచివాలయం వద్ద ఖాళీ బిందెలతో ఆందోళన
- మూడు నెలలుగా తాగునీటి కష్టాలు.
- పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యంపై మహిళల ఆగ్రహం.



**తడ , జూలై 10 (మనసులో మాట):**

తిరుపతి జిల్లా తడ మండలం గ్రద్దగుంట గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చింది. గత మూడు నెలలుగా గ్రామ స్తులు గుక్కెడు నీటి కోసం అల్లాడుతున్నా అధికారులు, పంచాయతీ సిబ్బంది స్పందించకపోవడంతో మహిళలు శుక్ర వారం భగ్గుమన్నారు. ఖాళీ బిందెలతో గ్రద్దగుంట సచివాలయం వద్ద ధర్నాకు దిగారు.రోజువారీ అవసరాలకు నీరు లేక మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రని, తాగునీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన దయనీయ పరిస్థితి నెలకొంద ని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారులు, వృద్ధులు సైతం నీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నా అధికార యంత్రాంగం మొద్దునిద్ర వీడటం లేదని మండిపడ్డారు. నీటి సమస్యపై పలుమార్లు పంచాయతీ సి బ్బందికి విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని మహిళలు ఆరోపించారు. మూడు నెలలుగా ప్రజలు దాహంతో అల్లాడుతుంటే అధికారులు ఏం చేస్తున్నా రు? ప్రజల సమస్యలు పట్టించుకోకపోతే సచివాలయాలు ఎందుకు? పంచాయతీ సిబ్బంది బాధ్యత ఏమిటి?" అంటూ నిల దీశారు.కనీసం తాగునీరు అందించాల్సిన అధికారులు ఇప్పుడు ఎందుకు కనిపించ డం లేదని ప్రశ్నించారు. ప్రజలకు గుక్కెడు నీరు అందించలేని పాలనపై తీవ్ర అసంతృ ప్తి వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ఉన్నతాధికా రులు స్పందించి గ్రద్దగుంటలో తక్షణమే తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సమస్యకు శాశ్వత పరి ష్కారం చూపకపోతే మరింత పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని మహిళలు హెచ్చ రించారు.

## ఆస్తులు శాశ్వతం కాదు- చదువే విద్యార్థులకు శాశ్వత ఆస్తి



- ఎమ్మెల్యే కురుగొండ్ల

**వెంకటగిరి జులై 10 (మనసులో మాట):**

పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో కలెక్ట ర్లు, ఉన్నతాధికారులుగా ఎదగడమే లక్ష్యం గా కూటమి ప్రభుత్వం విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తోందని వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఉద్ఘాటించారు.ఈ రోజు వెంకటగిరి పట్టణములోని మహాత్మా జ్యోతిబా పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగాపాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ట్రాక్ సూట్లు, స్పోర్ట్స్ షూస్, మరియు "శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ "విద్యా మిత్ర కిట్లను ఎమ్మెల్యే తన చేతుల మీదుగా విద్యార్థుల కుపంపిణీ చేశారు. అనంతరం నూతన ట్రాక్ సూట్లు ధరించిన విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే ఉత్సాహంగా గడిపారు. సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే కురు గొండ్ల మాట్లాడుతూ, "హాస్టల్ భవనాలు, ఆస్తులు అనేవి శాశ్వతం కాదు, కానీ మీరు నేర్చుకునే చదువు మాత్రమే మీకు శాశ్వతమైన ఆస్తి. తల్లిదండ్రులకు భారం కాకుండా, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ ఉచిత సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలి అనివిద్యార్థు లకుసూచించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి (విజన్ 2020) ద్వారా గతంలో ఐటీ రంగం ఎలా అభివృద్ధి చెందిందో గుర్తుచేశారు. ఇప్పుడు 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రాష్ట్రాల కంటే ముందు వరుసలో నిలపెట్టడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచే స్తోందనితెలిపారు.యువతకు ఉద్యోగ అవ కాశాలు కల్పించేందుకు గౌరవ మంత్రి నారా లోకేష్ బాబువిదేశాల్లో సైతం పర్య టించి పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకువ చ్చేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు.ఈ మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలమౌలిక సదుపా యాల అభివృద్ధి మరియు మరమ్మతుల నిమిత్తం ప్రభుత్వం సుమారు 54 లక్షల రూపాయలను మంజూరు చేసిందని ఈ సందర్భంగా నాయకులు గుర్తుచేశారు. కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే నేరుగా పాఠశాల వంటగదిని పరిశీలించి, అధి కారులతో కలిసి అన్నం,ఆలుగడ్డ కూర తదితర వంటకాలను స్వయంగాతనిఖీచే శారు.విద్యార్థులకు రోజూ అందించే మెనూ వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకుని, భోజనంలో నాణ్యత ఏమాత్రం తగ్గకూడద ని, పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటిం గ్ కమిటీ చైర్మన్ పొనుగోటి విశ్వనాథం , మండల విద్యాధికారి కొండయ్య నాయుడు , పట్టణ అధ్యక్షులు అవ్వరు సత్యనారాయణ , మాజీ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పులుకులు రాజేశ్వరరావు , మున్సి పల్ మాజీ వైస్ చైర్మన్ బేరం రాజేశ్వరరావు , వెంకటగిరి రూరల్, డక్కిలి మండలాల అధ్యక్షులు, రూరల్ మండల నాయకులు, మహిళ నాయకురాలు, స్థానిక స్కూల్ ప్రిన్సిపాల్, పట్టణ స్థానిక నాయకులు,ఉ పాధ్యాయులు,అధికారులు మరియు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు సమక్షంలో మంత్రి ఆనం జన్మదిన వేడుకలు



అమరావతి/నెల్లూరు, ప్రతినిధి, జూలై 10, మనసులో మాట: రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్వహస్తాలతో కేక్ కట్ చేయించి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సహచర మంత్రులు, ప్రజాప్రతినిధులు కలిసి కేక్ కట్ చేసి ఆయనకు హృదయపూర్వక శు



భాకాంక్షలు అందజేశారు. రైతు పక్షపాతిగా, నెల్లూరు జిల్లా, ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకుడిగా, ప్రజల మనిషిగా పేరొందిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రజాసేవలో మరింత ఉన్నత విజయాలు సాధించాలని, ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షుతో ప్రజలకు సేవ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహా మంత్రివర్గ సభ్యులు ఆకాంక్షించారు. ఈ వేడుకలు ఆప్యాయతపూర్వక వాతావరణం లో జరిగాయి. పలువురు నాయకులు, అధికారులు, శ్రేయోభిలాషులు మంత్రి ఆనంకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన ప్రజాసేవా ప్రస్థానం మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

నెల్లూరు, ప్రతినిధి, జూలై 10, మనసులో మాట:



ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని సత్వర పరిష్కారం అందించడమే లక్ష్యంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నెల్లూరు వేదాయపాళెం లోని తన కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక, భూ, రెవెన్యూ, పింఛన్లు, సంక్షేమ పథకాలు తదితర సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను ఎమ్మెల్యేకు అందజేశారు. ప్రజలు సమర్పించిన ప్రతి అర్జీని సోమిరెడ్డి స్వయంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి కొన్ని సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలను తెలుసుకుని వీలైనంత త్వరగా పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజల నుంచి అందిన ప్రతి వినతిపత్రాన్ని పీజీఆర్ఎస్ లో నమోదు చేసి, నిర్ణీత గడువులోగా పరిష్కారం అయ్యేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నామని చెప్పారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు పారదర్శకంగా, వేగంగా అందేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు, ప్రజా, ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బి.సి. బాలికల హాస్టల్‌లో ఆరోగ్య తనిఖీలు

- విద్యార్థినులకు అవగాహన ఎం ఎల్ హెచ్ పి ఎస్ ,

ముదిగుబ్బ, జూలై 10 (మనసులో మాట):





మండలంలోని దొరిగల్లు రోడ్డులో ఉన్న బి.సి. బాలికల హాస్టల్‌ను వైద్య ఆరోగ్య సిబ్బంది సందర్శించి విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు .ఈ సందర్భంగా హాస్టల్‌లోని వంటగది, రెండు గదుల్లో ఏర్పాటు చేసిన ఆర్.ఓ. యూనిట్లు, నీటి ట్యాంకును తనిఖీ చేసి పరిశుభ్రత ప్రమాణాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థినులకు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు డెంగ్యూ, మలేరియా వంటి కాలానుగుణ వ్యాధుల నివారణ చర్యలపై ఆరోగ్య అవగాహన కల్పించారు.విద్యార్థినులకు హెచ్‌బి (హిమోగ్లోబిన్) పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి జ్వర నివారణ మాత్రలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సి. హెచ్.ఓ. సరస్వతమ్మ, ఎం.ఎల్.హెచ్. పి.ఎస్. కావేరి, స్వర్ణలత , లు ఎం.పి. హెచ్.ఏ.లు స్వర్ణ , సనావుల్లా , శివమ్మ ఆశా కార్యకర్త అనురాధ , తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మదన్మోహన్ జన్మదిన వేడుకలు



- రాష్ట్ర దళిత ఐక్య వేదిక ఉపాధ్యక్షుడు ఓబులేసు

లక్కిరెడ్డిపల్లి 10, జూలై (మనసులోమాట): రాష్ట్ర దళిత ఐక్య వేదిక ఉపాధ్యక్షుడు లక్కిరెడ్డిపల్లి ఓబులేసు ఆధ్వర్యంలో.. భారీ కేక్ కట్ చేసి లక్కిరెడ్డిపల్లి గవర్నమెంట్ హాస్పిటల్ నందు రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ హాస్పిటల్ కమిటీ సభ్యులు కొండూరు వెంకటరామరాజు, భాస్కర్ రెడ్డి, క్లస్టర్ కో కన్వీనర్ బోనాల ధనంజయ,టిడిపి నాయకులు ధర్మరాజు, వైయస్ రమణ,తుమ్మల మల్లికార్జున, చింతకుంటపల్లి బాబు, డీలర్ అన్వర్ భాష, నాగరాజు, పీరయ్య, సుబ్బరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ రమణ, హేమంత్ నాయుడు, పీరయ్య, అశోక్, కావలి కిరణ్ కుమార్,కుర్ర సునీల్, బీసీ బీసీ నాయకులు రౌత్ శంకర్ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వై జంక్షన్‌లో మురుగు ఏరులు – ప్రజాగ్రహం



- కాలువ పనుల పేరుతో రహదారిపైకి మురుగునీరు.
- మున్సిపల్ నిర్లక్ష్యంపై మండిపాటు.
- దుర్వాసన, దోమల బెడదతో ప్రజల అవస్థలు వాహనదారులకు ప్రమాదకరంగా మారిన రోడ్డు - ప్రత్యామ్నాయ డ్రైనేజీ ఏర్పాటు చేయని అధికారుల నిర్లక్ష్యం

సూళ్లూరుపేట, జూలై 10 (మనసులో మాట): తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలోని షార్ రోడ్డు వై జంక్షన్ వద్ద ప్రస్తుతం నెలకొన్న పరిస్థితి స్థానికులను, వాహనదారులను తీవ్ర ఆగ్రహావేశాలకు గురిచేస్తోంది. పట్టణ అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న కాలువ పనుల సాకుతో సంబంధిత మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాలువ పూడికలు, నిర్మాణాలు చేపట్టినప్పుడు ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అధికారులు, బాధ్యతారహితంగా మురుగునీటిని ప్రధాన రహదారిపైకి వదలడంపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ప్రస్తుతం వై జంక్షన్ రోడ్డుపై ఏరులై పారుతున్న మురుగునీటిని చూస్తుంటే, అదొక ప్రధాన రహదారిలా కాకుండా వరద బాధితులు ఆశ్రయం పొందే ప్రాంతంలా కనిపిస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ప్రధాన కూడలిలో మురుగునీరు నిలిచిపోవడంతో ద్విచక్ర వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దుర్వాసనతో కూడిన మురుగులో నుంచి వెళ్లాల్సి రావడంతో ప్రయాణికులు ముక్కు మూసుకుని వెళ్తున్నారు. అంతేకాకుండా దోమలు, ఈగలు వృద్ధి చెంది అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం పొంచి ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.అభివృద్ధి పేరుతో ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రత్యామ్నాయ డ్రైనేజీ ఏర్పాటు చేసి రహదారిపై నిలిచిన మురుగునీటిని తొలగించాలని, లేనిపక్షంలో ఆందోళనకు దిగుతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## భవిష్యత్తులో చిత్తూరులోనే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు



- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు ,జూలై 10,(మనసులో మాట):** చిత్తూరు నలువైపులా హైవే కనెక్టివిటీ పెరగడంతో భవిష్యత్తులో అనేక కంపెనీలు వస్తాయని, యువతకు స్థానికంగానే ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. జిల్లా ఉపాధి కార్యాలయం, అడెక్కో ఆధ్వర్యంలో శుక్రవారం చిత్తూరు ఎమ్మెల్యే వారి కార్యాలయం ప్రజా దర్బార్ లో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, మంత్రి నారా లోకేష్ గారు ప్రపంచవ్యాప్తంగా తిరిగి ఆంధ్రప్రదేశ్ కు అనేక కంపెనీలు తెచ్చేందుకు శ్రమిస్తున్నారని.. వారి కృషి ఫలితంగా ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు ఏపీకు వస్తున్నాయన్నారు. చెన్నై బెంగళూరు అనుసంధానంగా చిత్తూరులో కంపెనీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి గారికి విన్నవించినట్లు చెప్పారు. జాబ్ మేళా కు హాజరైన అభ్యర్థులతో ఎమ్మెల్యే స్వయంగా మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి పద్మజ, అడెక్కో ప్రతినిధులు పాల్గొన్నారు.

## టమోటా రైతులకు న్యాయం చేస్తాం - ఏఎంసీ చైర్మన్ కే. రాజన్న



**పలమనేరు జూలై 10( మనసులో మాట ):** స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం ఉదయం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కే. రాజన్న టమాటా రైతులతో వ్యాపారస్తులతో సమావేశమయ్యారు. ప్రస్తుతం టమోటా ధరలు పతనమవుతున్న నేపథ్యంలో మార్కెట్ యార్డులో జరుగుతున్న వేలం ప్రక్రియను చైర్మన్ కే. రాజన్న, ఉపాధ్యక్షులు పసుపులేటి దిలీప్, మార్కెట్ యార్డు కార్యదర్శి వి. సంజీవ కుమార్, పాలకవర్గ సభ్యులతో కలిసి స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులు పండించిన టమోటాల ధరలు మరియు ఎదుర్కొంటున్న సమస్యలపై రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. "రైతులకు అన్యాయం జరగనివ్వం. రైతు సంక్షేమమే మా ప్రథమ ప్రాధాన్యత" అని చైర్మన్ రాజన్న తెలిపారు. ప్రతిరోజు మార్కెట్ యార్డ్ ను సందర్శించి రైతుల యోగక్షేమాలను తెలుసుకుంటామని చెప్పారు. అదేవిధంగా వి.కోట ఉప మార్కెట్ యార్డ్ ను కూడా ప్రతిరోజు సందర్శించి అక్కడి రైతులు పండించిన టమోటాలు, కూరగాయల ధరలు ఇతర వివరాలను అడిగి తెలుసుకొని తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు డైరెక్టర్లు శంకరప్ప, గంగవరం టిడిపి కార్యదర్శి మంజునాథ్ సిబ్బంది. పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు





- ముఖ్యఅతిథిగా హాజరైన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి
- ఆర్టీసీ ఉద్యోగుల ఆరోగ్యమే లక్ష్యం
- ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి

**నెల్లూరు, ప్రతినిధి, జూలై 10, మనసులో మాట:** ఆర్టీసీ ఉద్యోగులు సమక్షంలో ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సేవా కార్యక్రమాలతో సన్నపురెడ్డి సురేష్ రెడ్డి ఆదర్శం ప్రజాసేవే పరమావధిగా, ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న నెల్లూరు ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి తన జన్మదినాన్ని సేవా కార్యక్రమాలకు అంకితం చేశారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ జిల్లా వ్యాప్తంగా ఉచిత మెగా వైద్య పరీక్షల శిబిరాలను నిర్వహించారు. హ్యాపీ అండ్ హెల్తీ ఫ్యామిలీకి స్వాగతం అనే నినాదంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నెల్లూరు జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మెగా వైద్య శిబిరాలకు ఆర్టీసీ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ మరింత సమర్థవంతంగా ప్రజలకు సేవలు అందించగలదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వైద్య శిబిరాల్లో నారాయణ హాస్పిటల్, ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్, జయభారత్ హాస్పిటల్, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి జీజీహెచ్, ఈఎస్ఐ హాస్పిటల్‌తో పాటు జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు చెందిన నిపుణుల బృందాలు పాల్గొని ఉద్యోగులకు ఉచిత వైద్య సేవలు అందించాయి. సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు నేత్ర పరీక్షలు, గుండె సంబంధిత పరీక్షలు, మధుమేహం, రక్తపోటు తదితర వ్యాధుల స్క్రీనింగ్ నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు అందించారు. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కొంతమందికి పదవులు గౌరవాన్ని పెంచుతాయి అని, మరికొందరు తమ వ్యక్తిత్వంతో పదవులకే గౌరవం తీసుకొస్తారు అని అన్నారు. అలాంటి నాయకుల్లో సన్నపురెడ్డి సురేష్ రెడ్డి ఒకరు అని కొనియాడారు. విద్యార్థి దశ నుంచే యువ నాయకులను ప్రోత్సహిస్తూ వచ్చిన సురేష్ రెడ్డి తన రాజకీయ జీవితానికి కూడా స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. ఆర్టీసీ జోనల్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఉద్యోగుల సంక్షేమం కోసం పలు వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారని, ఆయన చేపట్టే ప్రతి మంచి కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యేగా తన సంపూర్ణ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. సన్నపురెడ్డి సురేష్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులు నిరంతరం సుదూర ప్రాంతాల్లో విధులు నిర్వహించడం వల్ల ఆరోగ్య సమస్యలు ఎక్కువగా ఎదుర్కొంటారని, అందుకే ప్రతి ఉద్యోగి, వారి కుటుంబ సభ్యులు ఈ ఉచిత వైద్య శిబిరాలను తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణకు ఆర్టీసీ యాజమాన్యం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, జిల్లాలోని అన్ని డిపోలలో దశలవారీగా ఇలాంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. జన్మదిన వేళ ఆడంబరాలకు దూరంగా ఉద్యోగుల ఆరోగ్యాన్ని కేంద్రబిందువుగా చేసుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించిన సన్నపురెడ్డి సురేష్ రెడ్డికి రాజకీయ, సామాజిక, ఉద్యోగ సంఘాల నాయకులు, ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజినల్ మేనేజర్ షమీం, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మాధవి, ఆర్టీసీ ఉన్నతాధికారులు, బీజేపీ నాయకులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, వైద్య నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ బిల్లుల ఆన్‌లైన్ చెల్లింపులకు ప్రాధాన్యం

**తిరుపతి బ్యూరో, జూలై 10 (మనసులో మాట):** ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపిఎస్‌పిడిసిఎల్) పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన సేవలను అందించేందుకు సంస్థ నిరంతరం కృషి చేస్తోంది. డిజిటల్ యుగానికి అనుగుణంగా అత్యాధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ వినియోగదారులకు విద్యుత్ సేవలను మరింత సరళతరం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలో వెబ్‌సైట్ ద్వారా విద్యుత్ బిల్లుల ఆన్‌లైన్ చెల్లింపు విధానంతో పాటు అధికారిక మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చి, వేగవంతమైన, సురక్షితమైన, పారదర్శకమైన చెల్లింపు వ్యవస్థను అమలు చేస్తోంది. ప్రస్తుతం మొత్తం బిల్లుల్లో 49.50 శాతం ఆన్‌లైన్ ద్వారా చెల్లింపులు జరుగుతున్నాయి. ఈ శాతాన్ని దశలవారీగా 100 శాతానికి పెంచడమే సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. డిజిటల్ చెల్లింపులను మరింత



ప్రోత్సహించే దిశగా సంస్థ పలు చర్యలు చేపడుతోంది. ఎలక్ట్రిసిటీ రెవెన్యూ కార్యాలయాలు (ఈఆర్ఓలు)లో కూడా ఆన్‌లైన్ చెల్లింపులకే ప్రాధాన్యం కల్పిస్తోంది. బిల్లుల వసూళ్లలో పారదర్శకతను మరింత పెంపొందించేందుకు, నగదు లావాదేవీలను తగ్గించేందుకు దశలవారీగా బిల్లు వసూళ్ల కేంద్రాలను మూసివేసే ప్రక్రియను అమలు చేస్తోంది. విద్యుత్ బిల్లుల ఆన్‌లైన్ చెల్లింపులపై వినియోగదారుల్లో చైతన్యం తీసుకువస్తున్నాం. విద్యుత్ బిల్లుల ఆన్‌లైన్ చెల్లింపులపై వినియోగదారుల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. విద్యుత్ బిల్లుల వసూళ్లలో పారదర్శకత పెంపొందించడంతో పాటు వంద శాతం డిజిటల్ చెల్లింపులను అమలు చేయాలని అన్ని జిల్లాల సూపరింటెండింగ్ ఇంజనీర్లకు ఆదేశాలు జారీ చేశాం. ఈ లక్ష్యంతో దశలవారీగా బిల్లు వసూళ్ల కేంద్రాలను మూసివేసే చర్యలు కొనసాగుతున్నాయి. డిజిటల్ చెల్లింపుల సందర్భంగా గుర్తు తెలియని లింకులు, సందేశాలు, నకిలీ యాప్‌లను నమ్మి మోసపోవద్దు. విద్యుత్ బిల్లులను ఏపిఎస్‌పిడిసిఎల్ అధికారిక మొబైల్ యాప్, అధికారిక వెబ్‌సైట్ ద్వారానే చెల్లించాలని వినియోగదారులను కోరుతున్నాం. సురక్షితమైన, వేగవంతమైన, పారదర్శకమైన సేవల కోసం వినియోగదారులు ఆన్‌లైన్ చెల్లింపులకు ప్రాధాన్యం ఇవ్వాలని ఏపిఎస్‌పిడిసిఎల్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు.

# ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోంది

- సర్ కార్యక్రమాన్ని నిర్వహించడంలో BLO లు, మరియు బి ఎల్ ఏ లు ప్రముఖ పాత్ర
- జూలై 14 లోపు ఓటరు వివరాల డిజిటలైజేషన్ పూర్తి చేయడానికి చర్యలు చేపడుతున్నాము
- SIR ప్రక్రియ సంబంధించి వారం, వారం వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించుచున్నాము
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు, జూలై 10(మనసు లో మాట):**

జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (Special Intensive Revision-SIR) ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ (SIR) పై పాత్రికేయ మిత్రులతో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో DRO ,K. మోహన్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని ఈఆర్వోలు, బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) గత నెల 15వ తేదీ నుంచి క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ప్రక్రియను నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రజల నుంచి సంతకాలు తీసుకుని, వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి, అనంతరం డిజిటైజేషన్ ప్రక్రియను పూర్తి చేస్తున్నారని వివరించారు. జిల్లాలో మొత్తం 13,40,126 మంది ఓటర్లకు గాను 13,39,675 ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేయగా, 99.97 శాతం పంపిణీ పూర్తయిందని తెలిపారు. ఇప్పటి వరకు 10,67,946 ఫారాలు డిజిటైజ్ చేయబడగా, మొత్తం డిజిటైజేషన్ పురోగతి 79.69 శాతానికి చేరుకుందని చెప్పారు. నియోజకవర్గాల వారీగా డిజిటలైజేషన్ పురోగతి ఈ విధంగా ఉందన్నారు: నగరి - 84.02 శాతం,జి.డి. నెల్లూరు - 81.37 శాతం, చిత్తూరు - 76.71 శాతం, పూతలపట్టు - 79.72 శాతం, పలమనేరు - 80.34 శాతం, కుప్పం - 76.18 శాతం జిల్లాలో ఇప్పటివరకు 19,701 మంది మరణించిన ఓటర్లు, 8,344 మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు, 7,263 మంది ఇప్పటికే ఇతర ప్రాంతాల్లో ఓటరుగా నమోదు చేసుకున్న వారు, 789 మంది గైర్హాజరు, 108 ఇతర కేసులు గుర్తించబడ్డాయని తెలిపారు. మొత్తం 36,205 మంది (2.70 శాతం) అన్‌కలెక్టబుల్‌గా గుర్తించబడ్డారని చెప్పారు. తుది పరిశీలన అనంతరం ఈ సంఖ్య సుమారు లక్ష వరకు అన్‌కలెక్టబుల్ కేటగిరీలోకి వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 1,511 మంది బీఎల్‌ఓలు పనిచేస్తుండగా, వారిలో 1,064 మంది బీఎల్‌ఓలు 85 శాతం కంటే తక్కువ డిజిటైజేషన్ పురోగతిలో ఉన్నారని తెలిపారు. గత 24 గంటల్లో 42,920 ఫారాలు డిజిటైజ్ చేసినట్లు వెల్లడించారు. ఈ నెల 14వ తేదీన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై సమగ్రంగా చర్చిస్తామని తెలిపారు.అదేవిధంగా, డ్రాఫ్ట్ ఓటరు జాబితాను ఈ నెల 21వ తేదీన విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల వద్ద ప్రతి బీఎల్‌ఓకు సంబంధించిన వివరాలు అందుబాటులో ఉన్నాయని, అవసరమైన సమాచారం కోసం వారు సంబంధిత బీఎల్‌ఓలను నేరుగా సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు.

**బీఎల్ఓతో 'కాల్ బుక్' సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోండి:**

ఎన్నికల సంఘం అందిస్తున్న డిజిటల్ సేవలను ప్రజలు ఉపయోగించుకుని ఓటరు సేవలను మరింత సులభతరం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఓటర్లు ECINET మొబైల్ యాప్‌లోని "Book a Call with BLO" ఆప్షన్ ద్వారా లేదా voters.eci.gov.in వెబ్‌సైట్ ద్వారా ఈ సేవను ఉపయోగించుకోవచ్చని సూచించారు. కాల్ బుక్ చేసిన 48 గంటలలోపు సంబంధిత బీఎల్‌వో (BLO) స్వయంగా ఓటరును సంప్రదించి, వారికి కావలసిన సమాచారాన్ని అందిస్తారని కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు. జిల్లాలో ప్రస్తుతం జరుగుతున్న ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో అర్హులైన ప్రతి పౌరుడూ ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు.. పేరు, వయసు, చిరునామా వంటి వివరాల్లో మార్పులు, సవరణలు ఉంటే ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా విజయవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు, బీఎల్‌ఓలు, ఈఆర్వోలు సమన్వయంతో పనిచేస్తున్నారని, ప్రజలు కూడా పూర్తి సహకారం అందించాలని కోరారు.

# దోమల నియంత్రణకు పటిష్ట చర్యలు



- డ్రోన్ ద్వారా బీటీ మందు పిచికారి.
- కమిషనర్ పి నరసింహ ప్రసాద్

**చిత్తూరు, జూలై 10,(మనసు లో మాట):**

నగరంలో దోమల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ పి నరసింహ ప్రసాద్ చెప్పారు. ఫ్రైడే ఫ్రైడే, డెంగీ నివారణ మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం నగరపాలక పరిధిలోని దుర్గా నగర్ కాలనీలో ని మురికి నీటిపై డ్రోన్ ద్వారా దోమల లార్వాలను నాశనం చేయడం కోసం బీటీ మందును పిచికారి చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డెంగీ నివారణ చర్యలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ.. దోమల నియంత్రణ చర్యలకు ప్రజలు సహకరించాలని కోరారు. ప్రధానంగా గృహ పరిసరాల్లో నిలువ నీరు లేకుండా చూడాలన్నారు. నగరపాలక పరిధిలో నిల్వ నీటి కుంటలు, మురుగునీటి నిల్వ ప్రాంతాలు, మనుషులు వెళ్ళలేని ప్రాంతాల్లో డ్రోన్ ద్వారా దోమల లార్వాలను నాశనం చేయడం కోసం బీటీ మందు పిచికారి చేయిస్తున్నట్లు చెప్పారు. రానున్న వర్షాకాలం నేపథ్యంలో నగరంలోని అన్ని వార్డుల్లో కాలువల్లో పూడికతీత పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు.ఎంహెచ్వో డా. లోకేష్ మాట్లాడుతూ.. నగరంలో శుక్రవారం దుర్గా నగర్ కాలనీ, బాలాజీ నగర్, ధర్మరాజుల కాలనీ, ఓబనపల్లి గంగమ్మకుంట ప్రాంతాల్లో డ్రోన్ ద్వారా బీటీ మందును పిచికారి చేయించామన్నారు. కార్యక్రమంలో ప్రజారోగ్య విభాగం అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# తిరుపతికి రూ.4.99 కోట్ల రహదారి పనులకు ఆమోదం

- ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి చొరవ ఫలితం.

**తిరుపతి బ్యూరో, జూలై 10 (మనసులో మాట) :**



తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించేందుకు తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి చేసిన నిరంతర కృషికి కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన కింద ఎంపీ ప్రతిపాదించిన రహదారి పనులకు గతంలో రాష్ట్ర పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖకు తన సమ్మతిని తెలియజేస్తూ, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి తక్షణ ఆమోదం పొందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తిరుపతి ఎంపీ గురుమూర్తి విజ్ఞప్తిని పరిశీలించిన కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గానికి చెందిన 4 గ్రామీణ రహదారి పనులకు రూ.4.99 కోట్ల అంచనా వ్యయంతో ఆమోదం మంజూరు చేసినట్లు లేఖ ద్వారా ఎంపీకి తెలియజేశారు. మొత్తం 4.65 కిలోమీటర్ల పొడవున ఈ రహదారులు నిర్మించబడనున్నాయి. వీటి ద్వారా ఇప్పటివరకు సరైన రహదారి సౌకర్యం లేని నాలుగు గ్రామాలకు మెరుగైన రవాణా అనుసంధానం కలగనుంది.

**ఆమోదం పొందిన రహదారి పనులు ఇవి:**

చిల్లకూరు మండలం: తీగపాలెం పీఆర్ రోడ్డు నుండి పల్లివానిదిబ్బ వరకు - 1.28 కి.మీ (రూ.1.51 కోట్లు).

దక్కిలి మండలం: మోపూరు రోడ్డు నుండి ఎం.వెల్లంపల్లి వరకు - 1.28 కి.మీ (రూ.1.39 కోట్లు).

సత్యవేడు మండలం: తడ-సత్యవేడు రోడ్డు నుండి వానెల్లూరు గ్రామం వరకు - 1.05 కి.మీ (రూ.1.04 కోట్లు).

శ్రీకాళహస్తి మండలం: శ్రీకాళహస్తి-ముసలిపేడు రోడ్డు నుండి వేదం పెద్దమిట్ట కండ్రిగ వరకు - 1.04 కి.మీ (రూ.1.05 కోట్లు).

ఈ రహదారి పనులు పూర్తయితే గ్రామీణ ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి రంగాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి తెలిపారు. అలాగే పనులు నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి అయ్యేలా సంబంధిత అధికారులతో నిరంతరం సమన్వయం కొనసాగిస్తానని ఆయన పేర్కొన్నారు.

# ప్రజాదర్బార్ లో వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్



**చిత్తూరు ,జూలై 10,(మనసు లో మాట):**

ప్రజాదర్బార్ లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ వినతులు స్వీకరించారు. ఎమ్మెల్యే స్వయంగా అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకుని వినతులు స్వీకరించారు. పలు సమస్యలను అక్కడికక్కడే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరడం జరిగింది. పలు సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యే కి వినతి పత్రాలు సమర్పించారు. చిత్తూరులో గత కొన్ని ఏళ్లుగా ఉన్న కమర్షియల్ టాక్స్ కార్యాలయాన్ని తిరుపతికి తరలించవద్దని సంబంధిత ఉద్యోగులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## జాండ్రపేట పాఠశాలలో విద్యాసామాగ్రి పంపిణీ



**వాకాడు మనసులో మాట జూలై 10:** తిరుపతి జిల్లా వాకాడు మండలం జాండ్రపేట ప్రాథమిక పాఠశాల ప్రీ ప్రైమరీ విద్యార్థినీ విద్యార్థులకు శుక్రవారం నెల్లూరు జిల్లా కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన ఎం.వి రావు ఫౌండేషన్ వారి సౌజన్యంతో విద్యార్థినీ విద్యార్థులకు విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎం పి పి పాఠశాల ఉపాధ్యాయురాలు ప్రభావతి, మాట్లాడుతూ. ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ మా పాఠశాల విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేయడం సంతోషం గా ఉందన్నారు.అనంతరం విద్యార్థులచే సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.గ్రామస్తులకు విద్యార్థులకు వేసవి కాలంలో వచ్చే అమ్మవారు చికెన్ ఫాక్స్ లాంటి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా హోమియో మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం వి. రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ, కార్యదర్శి ఎం విజయలక్ష్మి, అంగన్వాడీ టీచర్ రేణుక గ్రామస్తులు పాల్గొన్నారు.

---

## ప్రత్యేక సమగ్ర సవరణ' (సర్ ) కార్యక్రమం పరిశీలించిన ఎమ్మెల్యే



**వెంకటగిరి జులై 10(మనసులో మాట ):** భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ )ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా వెంకటగిరి శాసనసభ్యులుకురుగొండ్ల రామకృష్ణ ప్రత్యేక దృష్టి సారించారు. వెంకటగిరి పట్టణంలో 10వ వార్డు, మనులాలపేట,పరుశురాం కాలనీ మరియు 4వ వార్డ్, రహ్మత్ నగర్ లలో శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. క్షేత్ర స్థాయిలో వీధివీధినా కలియతిరుగుతూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు.మన ఓటు.. మన బాధ్యత' అనే నినాదంతో, పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనే లక్ష్యంగా క్షేత్ర స్థాయిలో వీధివీధినా కలియతిరుగుతూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ నుస్వయంగా పరిశీలించారు ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా ఇంటింటికీ వచ్చి నిర్వహించే సర్వేలో ప్రజలందరూ విధిగా పాల్గొనలని,మీ ఇంటికి వచ్చే అధికారులకు సరైన గుర్తింపు పత్రాలను చూపించి, మీ ఓటు హక్కును కాపాడుకోవలన్నీ పిలుపునిచ్చారు. ఓటరుగా ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను గుర్తెరగాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకమైన జాబితా పొందించేందుకు అధికారులకుప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమం లో తెదేపా పట్టణ అధ్యక్షులు అవ్వారు సత్యనారాయణ, మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ భీరం రాజేశ్వరరావు, మాజీ పట్టణ అధ్యక్షుడు మంకు ఆనంద్, బి ఎల్ ఓ, ప్రజలు పాల్గొన్నారు.

# బ్రహ్మం సాగర్ వాటర్ స్కీమ్ ఘనతవైసీపీ ప్రభుత్వందే!



**కడప జూలై 9 మనసులో మాట.** కడప నగరంలోనిమాజీ డిప్యూటీ సీఎం నివాస కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించిన మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి.అంజాద్ భాష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాంలోనే అమృత్ 2.0 పథకం కింద కడప నగర అభివృద్ధి కోసం సుమారు రూ.575 కోట్ల విలువైన పనులకు పరిపాలనా అనుమతులు మంజూరయ్యాయని మాజీ డిప్యూటీ సీఎం, కడప నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.బి. అంజాద్ భాషా తెలిపారు. కడపలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రాజెక్టు పనులు ప్రారంభమయ్యే సమయంలో ఎన్నికల ప్రక్రియ రావడంతో పనులు ప్రారంభం కాలేదని పేర్కొన్నారు. అయితే, ఇప్పుడు అదే ప్రాజెక్టులకు కూటమి ప్రభుత్వం శంకుస్థాపనలు చేసి, కొత్తగా తామే తీసుకొచ్చిన అభివృద్ధి కార్యక్రమాలుగా ప్రచారం చేసుకోవడం ప్రజలను తప్పుదోవ పట్టించే చర్య అని విమర్శించారు.* కడప ఎమ్మెల్యే మాటలకే పరిమితమయ్యారని, చేతల్లో మాత్రం ఎలాంటి అభివృద్ధి కనిపించడం లేదని మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ బాషా విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయినా కడప నగర అభివృద్ధికి చిల్లిగవ్వ కూడా తీసుకురాలేకపోయారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కేవలం ప్రకటనలకే పరిమితమవుతున్నారని మండిపడ్డారు. జగన్ ప్రభుత్వం రూపొందించి,పరిపాలనా అనుమతులు ఇచ్చిన ప్రాజెక్టులకే ఇప్పుడు కొత్తగా క్రెడిట్ తీసుకునే ప్రయత్నం జరుగుతోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాత జీవోలను మార్చి కొత్త జీవోలు జారీ చేస్తూ, రెండేళ్ల తర్వాత అదే ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేయడం ద్వారా రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని ఆరోపించారు. ప్రాజెక్టు పనులకు సంబంధించిన కాంట్రాక్టులను స్థానిక ఎమ్మెల్యే తన అనుచరులకు అప్పగించారని కూడా అంజాద్ భాషా ఆరోపించారు. బ్రహ్మంసాగర్ నుంచి కడప నగరానికి రోజుకు 95 ఎంఎల్‌డీ తాగునీటిని అందించే ప్రాజెక్టు కూడా జగన్ ప్రభుత్వం హయాంలోనే సిద్ధమైందని ఆయన తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాంలో మంజూరైన పనులకు నేడు ఎమ్మెల్యే కూటమి నాయకులు ఫోజులు ఇవ్వడం వల్ల చరిత్ర మారదు... ప్రభుత్వ రికార్డులు, జీవోలు నిజాన్ని చెబుతూనే ఉంటాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కడప నగర అభివృద్ధికి ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా కొత్తగా కేటాయించలేదని, అయినప్పటికీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీసుకొచ్చిన అభివృద్ధి పనులకే శంకుస్థాపనలు చేసి "క్రెడిట్ చోరీ" చేస్తోందని విమర్శించారు. కడప ప్రజలు ఎవరు పనులు మంజూరు చేశారో, ఎవరు ఆలస్యం చేశారో బాగా తెలుసు. క్రెడిట్ చోరీతో ప్రజల విశ్వాసాన్ని సంపాదించలేరు. క్రెడిట్ చోరీ చేయడంలో చంద్రబాబు నాయుడిని మించిన వారు లేరని అంజాద్ భాషా వ్యాఖ్యానిస్తూ, కూటమి ప్రభుత్వం అభివృద్ధి పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు.*ప్రజల ప్రయోజనాలే ముఖ్యమని భావిస్తే రాజకీయ ప్రచారాన్ని పక్కనపెట్టి, ఇప్పటికే మంజూరైన అమృత్ 2.0 పనులను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.* *ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ పాక సురేష్, మాజీ కార్పొరేటర్లు మొహమ్మద్ షఫీ, ఆరిఫ్లా భాష, డిష్ జిలాన్ అజ్మతుల్లా ఖాన్, అలీ అక్బర్, షంషేర్, గంగరాజు, మల్లికార్జున, కే.బాబు, శ్రీ రంజన్ రెడ్డి, సుబ్బరాయుడు, రామచంద్రయ్య, త్యాగరాజు, రెడ్డి ప్రసాద్, బాలస్వామి రెడ్డి, ఆర్ వి రమణ, పత్తి రాజేశ్వరి, మరియలు, జమీల్, కంచుపాటి బాబు అబ్దుల్ సుభాన్ ఇతరులు పాల్గొన్నారు.*

# రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులకు సర్టిఫికెట్లు







**చెన్నూరు ,మనసులో మాట, జులై 10:** గత సంవత్సరము స్కూల్ గేమ్స్ లో భాగంగా చెన్నూరు మండలం నుండి మొట్టమొదటిసారిగా 60 మంది రాష్ట్రస్థాయికి మరియు నలుగురు జాతీయ స్థాయికి స్కూల్ గేమ్స్ లో భాగంగా క్రీడాకారులు పాల్గొనడం తెలిసిందే .గతంలో కోకో, కబడి, నెట్ బాల్ క్రీడల్లో మాత్రమే జాతీయస్థాయి రాష్ట్రస్థాయివెళ్లారు. కానీ ఇప్పుడు రామనపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ కు ఫిజికల్ డైరెక్టర్ గా పొలంకి గణేష్ బాబు గా వచ్చిన తర్వాత స్విమ్మింగ్,బాక్సింగ్,నెట్ , బాల్, గట్కా ,ఫుట్బాల్, సేపక్త్ర, రగ్బీ టెన్నిస్,బ్యాట్మెంటన్, స్విమ్మింగ్, మోడ్రన్ పెంటలియన్ ఇంకా అనేక రకములైన గేమ్స్ను ఫిజికల్ డైరెక్టర్ గారు శిక్షణ ఇచ్చి వారిని రాష్ట్రస్థాయికి మరియు గట్కా ,రబ్బీ, నెట్బాల్ క్రీడలలో జాతీయ స్థాయికి తీసుకొని వెళ్లారు. స్కూల్ గేమ్స్ లో రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు గురువారం రామనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమామహేశ్వరి ఫిజికల్ డైరెక్టర్ గణేష్ బాబు విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు, ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ గణేష్ బాబు మాట్లాడుతూ.. ఇప్పుడు మన రాష్ట్రంలో నారా చంద్రబాబునాయుడు మరియు లోకేష్ స్పోర్ట్స్ కి ఎంతో ఆదరణ తీసుకొస్తూ మూడు పర్సెంట్ రిజర్వేషన్ కల్పించడం వల్ల క్రీడాకారులకు ఎంతో ఉపయోగంగా కరంగా ఉన్నది. వాటి వల్ల ఉద్యోగాల్లో గాని కాలేజీలలో గాని చేరుటకు క్రీడాకారులకు ఉపయోగపడుతున్నాయని తెలిపారు ఈ తరుణంలో ఒక స్కూల్ నుండి 60మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి మరియు 4 జాతీయస్థాయి ఆడడం విశేషం అన్నారు. సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వరి మాట్లాడుతూ పోలంకి గణేష్ బాబు, ఫిజికల్ డైరెక్టర్ ను అభినందిస్తూ రాబోయే రోజుల్లో కూడా విద్యార్థులను అనేక రకాలుగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి గొప్ప క్రీడాకారులుగా తీర్చిదిద్దవలెను అని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ ఉమా మహేశ్వరి తో పాటు ఫిసికల్ డైరెక్టర్ గణేష్ బాబు బాబాయ్య ,సుబ్బారెడ్డి గారు,మహేశ్వర్ రెడ్డి లక్ష్మీకాంతమ్మ మేడం దుర్గా సుశీల మేడం,భాగ్యవతి మేడం,మంజులవాని పాల్గొని క్రీడాకారులకు మరియు ఫిజికల్ డైరెక్టర్ పోలంకి గణేష్ బాబు గారికి అభినందలు తెలిపారు.

# ధర్మవరం మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా అడ్వకేట్ బిల్లే రవి

- ఎన్డీఏ కార్యాలయంలో ఘన సన్మానం.

**ధర్మవరం జులై 9 (మనసులో మాట):**



ధర్మవరం మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిలర్ గా అడ్వకేట్ బిల్లే రవి ఎంపిక కావడం పట్ల ఎన్ డి ఏ కార్యాలయంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు మంత్రి నియోజక వర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, బిజెపి నాయకులు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ మంత్రి సత్య కుమార్ సహకారంతో బిల్లే రవికి కీలక బాధ్యత వహించడం జరిగిందని తెలిపారు. బిల్లే రవికి ప్రభుత్వ నియామకం రావడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. ప్రజాసేవకు గుర్తింపు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్గా బిల్లే రవి నియామకము అని వారు స్పష్టం చేశారు. సేవను నమ్మినవారికి బాధ్యతలు తప్పక వస్తాయని, కష్టపడి పనిచేసిన కార్యకర్తకు బాధ్యతలు అప్పగించడం బిజెపి యొక్క ప్రత్యేకత అని వారు తెలిపారు. న్యాయవాది అయిన బిల్లే రవి ఏబీవీపీలో 1999 నుంచి విద్యార్థి నాయకుడిగా ప్రయాణం చేశారని తెలిపారు. విద్యార్థి దశ నుంచే విద్యార్థుల సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు. అనంతరం భారతీయ జనతా యువ మోర్చాలో పట్టణ కార్యదర్శి, పట్టణ అధ్యక్షుడు, జిల్లా కార్యదర్శి, ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర పదాధికారి వంటి పలు కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారని తెలిపారు. ధర్మవరం బార్ అసోసియేషన్‌లో రెండుసార్లు ట్రెజరర్‌గా బాధ్యతలు నిర్వహించి న్యాయవాదుల విశ్వాసాన్ని చూరగొన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేసు, కొంక నాగార్జున, చిన్నలింగమయ్య, నారా కొండయ్య చౌదరి, భక్తవత్సలం నాయుడు, వడ్డే శీన, తదితరులు పాల్గొని బిల్లే రవి కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నాలుగు రోజుల్లో ఓట్ల అప్‌లోడ్ పూర్తి చేయాలి

- టీడీపీ నేతలకు సోమిశెట్టి వెంకటేశ్వర్లు దిశానిర్దేశం

**ధర్మవరం జులై 9 (మనసులో మాట):**




ధర్మవరం నియోజకవర్గంలో ఓట్ల అప్‌లోడ్ ప్రక్రియ పూర్తికి మరో నాలుగు రోజులే గడువు మిగిలి ఉండటంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పని వేగవంతం చేయాలని ధర్మవరం నియోజకవర్గ పరిశీలకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు సూచించారు. శుక్రవారం పట్టణంలోని గాంధీనగర్ టీడీపీ కార్యాలయంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, ముఖ్య నాయకులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎన్నికల ప్రక్రియలో ఓట్ల నమోదు, అప్‌లోడ్ అత్యంత కీలకమని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వొద్దని అన్నారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు ఇప్పటివరకు సుమారు 71 శాతం ఓట్ల అప్‌లోడ్ పూర్తయిందని తెలిపారు. మిగిలిన ప్రక్రియను వచ్చే నాలుగు రోజుల్లో శాతం శాతం పూర్తి చేయాలని నాయకులకు సూచించారు. నాయకులు పార్టీ కార్యాలయాలకే పరిమితం కాకుండా వార్డులు, గ్రామాల్లో విస్తృతంగా పర్యటించాలని, ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు నమోదు, అప్‌లోడ్ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమయం తక్కువగా ఉన్నందున అందరూ సమన్వయంతో, ప్రణాళికాబద్ధంగా పనిచేసి లక్ష్యాన్ని సాధించాలని పిలుపునిచ్చారు.సమావేశంలో కమతం కాటమయ్య, మహేష్ చౌదరి, రాళ్లపల్లి షరీఫ్, మేకల రామాంజనేయులు, పరిసే సుధాకర్, ఫణికుమార్, లక్ష్మన్న, విజయ్ సారధి, సీబీఎన్ రామకృష్ణ, చింతపులుసు పెద్దన్న, కొత్తపేట ఆది, తలారి బాబు, విజయ్ చౌదరి, వంట రమేష్, ఏలుకుంట్ల రమణ, పోతుకుంట రవి, ఐటీడీపీ రాము, బిల్వంపల్లి బాబు, క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నేత్రదానంతో ఇద్దరికి వెలుగు అందించిన నాగరత్నమ్మ

**ధర్మవరం జులై 9 (మనసులో మాట)**





నేత్రదానముతో రెండు కుటుంబాల్లో వెలుగులు నింపిన నేత్రదాత నీలం నాగరత్నమ్మ అని యువర్స్ ఫౌండేషన్ మాజీ అధ్యక్షులు వైకె శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని శివనగర్ చెందిన నీలం నాగరత్నమ్మ (62) గుండెపోటు తో మరణించగా యువర్స్ ఫౌండేషన్ సభ్యులు వారి కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించి వారి అంగీకారం మేరకు అనంతపురం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డి.వై. కుల్లాయప్ప కంటి రెట్రావైల్ సెంటర్ వారి టెక్నీషన్ జి.రాఘవేంద్ర ఉదయం కంటి కార్నియా సేకరించడం జరిగింది అని తెలిపారు. నేత్రదానానికి సహకరించిన దాత కుమారులు నీలం నవీన్, శివకుయువర్స్ ఫౌండేషన్ వారు కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో యువర్స్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# బీటీ కళాశాల అభివృద్ధికి సహకరిస్తా



- పి.కె.ఎం ఉడా చైర్మన్ డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబు

**మదనపల్లె,జులై 9(మనసులో మాట):**

స్థానిక చారిత్రాత్మక బి.టి.కళాశాలను గురువారం పలమనేరు,కుప్పం,మదనపల్లె పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు సందర్శించారు.ఆయన కళాశాలలోని విద్యార్థులను,అధ్యాపకులను కలుసుకొని కళాశాల అభివృద్ధికి చేయాల్సిన పనుల గురించి విచారించారు.కళాశాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని విద్యార్థులకు అధ్యాపకులకు ఆయన భరోసా ఇచ్చారు.కళాశాల విద్యార్థులకు అవసరమైన స్పోర్ట్స్ కిట్టును రూ.50 వేల రూపాయలతో కొనుగోలు చేసి ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు.తమ తండ్రి అయిన బి. ఆర్ దొరస్వామి నాయుడు,కుప్పం మాజీ ఎమ్మెల్యే 1967 సంవత్సరంలో ఈ కళాశాల విద్యార్థిగా ఉండి విద్యార్థి సంఘం చైర్మన్ గా ఎన్నికై పనిచేశారని గుర్తుచేసుకున్నారు.ఈ ప్రాంత విద్యార్థులు బి.టి కళాశాలలో చేరి ఇక్కడ ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.



# ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పరిశీలించిన తహసిల్దార్



**వాకాడు మనసులో మాట జులై 9:**

ఓటర్ల ఎస్ ఐ ఆర్ ప్రక్రియను గురువారం వాకాడు మండల పరిధిలోని బూతులను తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ పరిశీలించారు. వాకాడు, నెల్లిపూడి, ఎర్రగాటిపల్లి, బాలిరెడ్డిపాలెం, జమీన్ కొత్తపాలెం, కొండూరు, తిరుమూరు, కల్లూరు, బూతుల్లో ఉన్న ఓటర్ లిస్టు పరిశీలించి. ప్రతి వాటర్ లిస్ట్ ను బిఎల్వోలు,అధికారులు, క్షుణ్ణంగా పరిశీలించి ఓటు కు అర్హత కలిగిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఇటువంటి అవకతవకులు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## కావలిలో కొత్త చిరునామాలో సెల్ఫ్ డ్రైవ్ రెంటెడ్ కార్స్ బ్రాంచ్ ప్రారంభం



**కావలి, జూలై 10, మనసులో మాట:**

కావలి పట్టణంలోని బ్రహ్మంగారి ఆలయం సమీపంలో, గ్లోబల్ స్కూల్ వద్ద కొత్త చిరునామాలో ఏర్పాటు చేసిన సెల్ఫ్ డ్రైవ్ రెంటెడ్ కార్స్ బ్రాంచ్‌ను జనసేన నాయకుడు కిషోర్ గునుకుల శుక్రవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా కిషోర్ గునుకుల మాట్లాడుతూ తక్కువ అద్దె నుంచే సరికొత్త మోడల్ సెల్ఫ్ డ్రైవ్ కార్లను జీరో డిపాజిట్ సౌకర్యంతో వినియోగదారులకు అందుబాటు లోకి తీసుకువచ్చినందుకు సంస్థ నిర్వాహకులను అభినందించారు. గతంలో నిర్వహిస్తున్న బ్రాంచ్‌ను కొత్త ప్రాంగణానికి మార్చి మరింత విస్తృత సేవలతో ప్రారంభించడం సంతోషకరమని తెలిపారు. పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, నూతన బ్రాంచ్ సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. ప్రస్తుతం యువతను విశేషంగా ఆకర్షిస్తున్న సరికొత్త మోడల్ సెల్ఫ్ డ్రైవ్ కార్లు కుటుంబ విహారాలు, వ్యాపార ప్రయాణాలు, ప్రత్యేక సందర్భాల కోసం అందుబాటులో ఉన్నాయని, సులభమైన అద్దె విధానంతో నాణ్యమైన సేవలు అందిస్తున్నామని సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు కర్రెద్దుల అశోక్, భవాని దంపతులు, కావలి ఫ్రాంచైజీ యజమానులు, డ్రీమ్ బస్ అధినేత చిత్తూరు బాలాజీ, స్టాకెంజో డైరెక్టర్ విష్ణు, తౌఫిక్, చరణ్, జనసేన నాయకులు ప్రశాంత్ గౌడ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు వ్యసనం వద్దు, జ్ఞానోదయం కావాలి

- జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పిలుపు.

**ధర్మవరం జులై 9 (మనసులో మాట):**




యువతకు వ్యసనం వద్దు, జ్ఞానోదయం కావాలి అని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ధర్మవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మాదక ద్రవ్యాల వ్యతిరేక ర్యాలీని జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ కలిసి జండా ఊపి ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ , డి ఎల్ ఎస్ ఏ రాజశేఖర్ మాట్లాడుతూ యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని వారి పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, సమాచారం కోసం 1972 టోల్ ఫ్రీ నెంబర్ సంప్రదించాలని తెలిపారు. ఎప్పుడూ సాధారణ ప్రజలతో మాట్లాడే తమకు, ఈరోజు ఉత్సాహవంతులైన యువతను, దేశానికి ఎంతో కీలకమైన విద్యార్థులను కలవడం చాలా సంతోషంగా ఉందన్నారు.గంట సేపటి నుండి ఎంతో క్రమశిక్షణతో ఎదురుచూస్తున్న విద్యార్థుల తీరును ఆయన అభినందించారు.తాము చదువుకునే రోజుల్లో డ్రగ్స్ వంటి వాటి గురించి వినేవాళ్లం కాదని, కనీసం టీవీలు కూడా ఉండేవి కావని గుర్తుచేశారు.కానీ నేటి యువతను పక్కదారి పట్టించడానికి చుట్టూ ఎన్నో రకాల ఆకర్షణలు (ఇంట్లో టీవీ, చేతిలో మొబైల్, బయట బైక్, ఇన్‌స్టాగ్రామ్, సోషల్ మీడియా వంటివి) ఉన్నాయని పేర్కొన్నారు.ఇన్ని ఆకర్షణలు ఉన్నప్పటికీ, వాటిని ఎదిరించి విద్యార్థులు తమ కెరీర్‌ను మౌల్డ్ చేసుకుంటున్నారంటే.. నాటి తరం కంటే నేటి తరం ఎంతో గొప్పదని వారు కొనియాడారు.స్నేహితుల ఒత్తిడి వల్ల అలవాటయ్యే సిగరెట్లు, డ్రగ్స్ వంటి వ్యసనాలు మొదట నెమ్మదిగా ప్రారంభమై, ఆ తర్వాత వాటి నుండి బయటపడటం చాలా కష్టంగా మారుతుందని హెచ్చరించారు. యోగా/వ్యాయామం చేయడం, ఉపాధ్యాయులను గౌరవించడం వంటి మంచి అలవాట్లను అలవర్చుకోవడానికి మనస్సును అదుపులో ఉంచుకుని ప్రత్యేకంగా శ్రమించాల్సి ఉంటుందని ఉదాహరించారు. భగత్ సింగ్ స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎస్పీ పేర్కొన్నారు. యువత డ్రగ్స్ వంటి అలవాట్లకు బానిసలై తమ జీవితాలను పాడు చేసుకోవద్దని హితవు పలికారు.జిల్లాలో ఎవరైనా డ్రగ్స్ వాడుతున్నట్లు లేదా విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని కోరారు. దీని కొరకు 1972 లేదా 112 టోల్ ఫ్రీ నెంబర్లకు సంప్రదించవచ్చని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ జి. అర్చన,ధర్మవరం మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య,ధర్మవరం తహసీల్దార్ దేవరాజ్ , మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు , రాష్ట్ర బీసీ మహిళా అధ్యక్షురాలు సంకారపు జయశ్రీ, బీజేపీ ఇంచార్జి,డాక్టర్ శ్రీనివాస రెడ్డి,సంధా రాఘవ, టీడీపీ ఇంచార్జి,శ్రీహరి, ఈగల్ విభాగం,డాక్టర్ జెథెస్వాని, సైకాలజిస్ట్,విద్యార్థులు,ఆశా వర్కర్స్, తధితరులు పాల్గొన్నారు.

## కల్లూరు పాఠశాలను తనిఖీ చేసిన యం పి డి ఓ



**వాకాడు మనసులో మాట జూలై 10:**

వాకాడు మండలం కల్లూరు గ్రామంలోని పాఠశాలను శుక్రవారం ఎంపీడిఓ ఎం. సాయి ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్శనలో ఎంపీడీవో ఎం సాయి ప్రసాద్‌తో పాటు వాకాడు మండల టీడీపీ ముఖ్య నాయకుడు దువ్వూరు. జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు.పాఠశాలలో మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజనం, విద్యార్థుల హాజరు, బోధన స్థితిగతులను ఎంపీడీవో ఎం. సాయి ప్రసాద్ క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల క్లస్టర్ ఉపాధ్యాయురాలు అన్నపూర్ణ , పిల్లలు పాల్గొన్నారు.

## వరదయ్యపాలెంలో ఎమ్మెల్యే ఆదిమూలం సుడిగాలి పర్యటన



**వరదయ్యపాలెం జూలై10(మనసులో మాట)**

భారీ స్థాయిలో టిడిపి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికిన వైనం ఈ మధ్యకాలంలో అనారోగ్యానికి గురైన టిడిపి సీనియర్ నాయకులు ముని చంద్రారెడ్డి ని, మాజీ మండల అధ్యక్షుడు చలపతి నాయుడు , శ్రీనివాస నాయుడు మరియు కొంతమందిని పరామర్శించిన ఎమ్మెల్యే ఆదిమూలం ఎమ్మెల్యే మండల పర్యటనకు వస్తున్నారని తెలిసి భారీ సంఖ్యలో ఎమ్మెల్యేను కలవడానికి, చూడడానికి స్వచ్ఛందంగా తరలివచ్చిన నాయకులు కార్యకర్తలు టిడిపి సీనియర్ నాయకుడు కరుణాకర్ నాయుడు ఆధ్వర్యంలో సంత వేలూరు నుండి వరదయ్యపాలెం వరకు బైక్ మరియు కార్ల ర్యాలీ యాదృచ్ఛికంగా ఎలాగో నాయకులు కార్యకర్తలు తనకోసం వచ్చారు కాబట్టి చిన్న పాటి సమావేశాన్ని ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే... ఆదిమూలం... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు రాబోయే స్థానిక ఎన్నికలకు సిద్ధమవ్వాలని... పిలుపునిచ్చారు...అభివృద్ధికి కీలకమైన జడ్పిటిసి,ఎంపీటీసీ,ఎంపీపీ సర్పంచ్ పదవులు టిడిపి గెలుచుకునే విధంగా కష్టపడాలని తద్వారా గ్రామస్థాయిలో అభివృద్ధి జరుగుతుందని నాయకులను కోరారు ఈ నియోజకవర్గంలో ఇప్పటికీ ఎప్పటికీ టిడిపికి కంచుకోటనన్న సందేశాన్ని మనం మన అధినేత మన ప్రియతమ నాయకుడు ముఖ్యమంత్రి కి పంపుదాం... అని తెలిపారు. నియోజకవర్గంలో రసవత్తర రాజకీయానికి తెర లేచిందనే చెప్పవచ్చు... రోజురోజుకు ఎమ్మెల్యే చెంత చేరే వారి సంఖ్య పెరుగుతుండడం దాన్ని ఆపాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్న కూడా లెక్కచేయకుండా ఏం జరుగుతుందో జరగని నిండా మునినోడికి చలి ఏముంది అనే విధంగా.... పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి ఈ సందర్భంగా కరుణాకర్ నాయుడు ఇచ్చిన విందు లో నియోజకవర్గ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.. పడి పడి పడి పడి లేచినోడు మామూలోడు అయితే మూలన కూర్చుంటాడు... కానీ ఇక్కడున్నది ఆదిమూలం.... పడి పడి లేచిన నిలవడు పరిగెత్తాడు... అంటున్న... అనుచరులు... అభిమానులు, టిడిపి కార్యకర్తలు... ఇదిలా ఉంటే మరోవైపు *కార్యక్రమం మధ్యలో సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం కుమారుడు కోనేటి సుమన్ కార్యక్రమంలో పాల్గొనడంతో వాతావరణం పసుపు పండగల మారిందిని.... రీఛార్జ్ అయిన నాయకులు కార్యకర్తలు.

# రైతులకు న్యాయం జరిగే వరకు భూమి ఉన్నవారికి పెన్షన్ ఇవ్వాలి

- ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి.



**రాయచోటి జూలై 10 మనసులో మాట:** భూమి ఉన్న రైతులకు సామాజిక భద్రత కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యేక పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రంగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రెవెన్యూ రికార్డుల్లో పేరు ఉన్న భూమిని మరొకరికి అమ్మినా, లేదా ఇతరుల పేర్లకు బదిలీ చేసిన సందర్భాల్లో కూడా సంబంధిత రైతుల పేరుతో ఆన్‌లైన్‌లో నమోదు కొనసాగుతున్న కారణంగా అనేక మంది వృద్ధ రైతులు పెన్షన్‌కుదూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిజమైన రైతు వద్ద భూమి లేకపోయినా, రికార్డుల్లో పేరు ఉండటంతో అధికారులు పెన్షన్ మంజూరు చేయడం లేదని పేర్కొన్నారు.అలాగే, అసైన్‌మెంట్ భూములు కలిగిన పలువురు దీర్ఘకాలంగా సాగు చేసుకుంటున్నప్పటికీ, రికార్డుల సమస్యల వల్ల సామాజిక భద్రతా పథకాల ప్రయోజనాలు పొందలేకపోతున్నారని అన్నారు. ఈ పరిస్థితుల కారణంగా పేద రైతు కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ సమస్యను పరిశీలించి, భూమి ఉన్న రైతుల పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని వారికి ప్రత్యేక పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని వంగిమల్ల రంగారెడ్డి కోరారు. అర్హులైన రైతులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించి, అర్హులందరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని రైతు సంఘం తరపున ఆయన డిమాండ్ చేశారు.

# వెంగమాంబ అమ్మవారి మహిమకు భక్తుల కానుకల జల్లు..!

- ఒక్క ఏడాదిలోనే రూ.12.71 లక్షల అదనపు ఆదాయం – రూ.50 లక్షలు దాటిన దేవస్థానం ఆదాయం




**దుత్తలూరు, జూలై 10 (మనసులో మాట):** నెల్లూరు జిల్లా దుత్తలూరు మండలం నర్రవాడలోని శ్రీ వెంగమాంబ పేరంటాలు అమ్మవారి బ్రహ్మోత్సవాలు ఈసారి భక్తిశ్రద్ధలతో పాటు ఆదాయంలోనూ చరిత్ర సృష్టించాయి. అమ్మవారిపై భక్తుల అపార విశ్వాసానికి నిదర్శనంగా ఈ ఏడాది దేవస్థానం ఆదాయం రూ.50,33,770కు చేరి కొత్త రికార్డు నమోదు చేసింది. దేవస్థానం విడుదల చేసిన అధికారిక లెక్కల ప్రకారం, గత ఏడాది రూ.37,62,670గా ఉన్న మొత్తం ఆదాయం, ఈసారి రూ.12,71,100 పెరిగి రూ.50 లక్షల మార్క్‌ను దాటడం విశేషంగా మారింది.

**టికెట్లు – ప్రసాదాలకే భారీ ఆదరణ**

ప్రత్యేక దర్శనం, టికెట్లు, ప్రసాదాల విక్రయాల ద్వారా గత ఏడాది రూ.12,51,080 ఆదాయం రాగా, ఈసారి అది రూ.18,86,930కు చేరింది. అంటే రూ.6,35,850 అదనంగా వసూలైంది.

**హుండీలోనూ కానుకల వెల్లువ**

భక్తులు సమర్పించిన హుండీ కానుకలు కూడా భారీగా పెరిగాయి. గత ఏడాది రూ.25,11,590 వచ్చిన హుండీ ఆదాయం, ఈసారి రూ.31,46,840కు చేరి రూ.6,35,250 పెరుగుదల నమోదైంది.

**భక్తుల విశ్వాసమే విజయానికి కారణం**

ఐదు రోజుల పాటు నిర్వహించిన బ్రహ్మోత్సవాలకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. అమ్మవారి దర్శనం, ప్రత్యేక పూజలు, రథోత్సవం, సాంప్రదాయ కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు ఉదారంగా విరాళాలు సమర్పించడంతో దేవస్థానం చరిత్రలోనే అత్యధిక ఆదాయం నమోదైనట్లు తెలుస్తోంది.

**ఆదాయంలో రికార్డు... అభివృద్ధిలోనూ అదే జోరు ఉంటుందా?**

దేవస్థానానికి భారీగా ఆదాయం సమకూరిన నేపథ్యంలో, ఆ నిధులను భక్తులకు మెరుగైన సౌకర్యాలు, ఆలయ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ఎలా వినియోగిస్తారన్న అంశంపై ఇప్పుడు భక్తుల దృష్టి నెలకొంది. దేవస్థానం పారదర్శకంగా నిధులను వినియోగించాలని భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# రిటైర్డ్ టీచర్ పద్మావతి పేరు పై విద్యార్థులకు ఉచిత విద్యా సామాగ్రి కిట్ల పంపిణీ

**కలికిరి జూలై 10 (మనసులో మాట) :**





కలికిరి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల లో 12 సంవత్సరాలు ప్రధానోపాధ్యాయురాలు గా విధులు నిర్వర్తించి రిటైర్డ్ అయిన శ్రీమతి పద్మావతి జ్ఞాపకార్థం గా వారి పుత్రుడు డాక్టర్ పవన్ గోపి, కుమార్తె సుధ వల్లి ల ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాల లోని విద్యార్థులందరికి నోట్ బుక్స్, అట్టలు, పెన్ను లతో కూడిన ఉచిత విద్యా సామాగ్రి కిట్ల ను వితరణ గా అందజేశారు. పద్మావతి సోదరి డాక్టర్ ప్రమీల ప్రతి సంవత్సరం పదవ తరగతి విద్యార్థులకు పాఠశాలలో ప్రథమ స్థానం వచ్చిన వారికి 25,000 రూపాయలు, ద్వితీయ స్థానం వచ్చిన వారికి 15,000 రూపాయలు, తృతీయ స్థానం పొందిన వారికి 10,000 రూపాయలు ఇవ్వడం జరుగుతోంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జయమ్మ మరియు ఉపాధ్యాయులు దాతలకు కృతజ్ఞతలు తెలియజేసారు.

# సర్ ఎన్యుమరేషన్ పూర్తి చేసిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్



**చిత్తూరు, జూలై 10,(మనసు లో మాట) :** చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ (ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ) సర్ కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ పత్రాన్ని పూర్తి చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే వారి కార్యాలయంలో ఎన్యూమరేషన్ దరఖాస్తును పూర్తి చేసి సంబంధిత బిఎల్వోకు అందించారు.

# మృతి చెందిన తెదేపా కార్యకర్త కుటుంబానికి భీమా సొమ్ము అందజేత



**చిత్తూరు ,జూలై 10,(మనసులో మాట):** తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్త, కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. చిత్తూరు వల్లియ్యప్ప నగర్ చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కె. వంశీ మే నెలలో రోడ్డు ప్రమాదంలో మరణించారు. పార్టీ సభ్యత్వ నమోదుతో పాటు చేయించిన భీమా మంజూరు అయింది. రూ.5లక్షలు నామిని దివ్య ఖాతాకు జమ అయ్యింది. ఈ మేరకు పార్టీ కోసం కష్టపడిన కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని తెలుపుతూ తెదేపా జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ గారు పంపిన లేఖను, భీమా మంజూరు పత్రాన్ని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం అందించారు.

# నేడు లక్కిరెడ్డి పల్లెలో విద్యుత్ కు అంతరాయం




- ట్రాన్స్‌కో ఎ ఈ హరినాద్

**లక్కిరెడ్డిపల్లి జూలై 10 (మానసలోమాట ):** శనివారము 11/07/26 తేదీన అనగా నేడు 33KV లక్కిరెడ్డిపల్లె ఫీడర్ ను మరమ్మత్తులు చేయుచున్నారు అందువలన ఉదయము 8:30నుండి 02:30వరకు లక్కిరెడ్డిపల్లి మండలం నందు కరెంటు ఉండదు. అని ఒక ప్రకటనలో విద్యుత్ ట్రాన్స్కో ఎఈ హరినాద్ తెలిపారు కావున లక్కిరెడ్డిపల్లి మండలం లోని రైతులు , విద్యుత్తు వినియోగదారులు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.

# కమర్షియల్ టాక్స్ కార్యాలయాన్ని తిరుపతి తరలించవద్దు



- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కు ఉద్యోగుల వినతి..

**చిత్తూరు, జూలై 10,(మనసు లో మాట):**

చిత్తూరులో దశాబ్దాలుగా కొనసాగుతున్న కమర్షియల్ టాక్స్ కార్యాలయాన్ని తిరుపతి జిల్లాకు తరలించవద్దని చిత్తూర్ డివిజన్ కమర్షియల్ టాక్స్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కు వినతి పత్రం అందించారు. శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే ని కలిసి వినతిపత్రం అందించారు. 1975 నుండి కమర్షియల్ టాక్స్ కార్యాలయం చిత్తూరులో కొనసాగుతోందని, ఈ పరిస్థితుల్లో కార్యాలయాన్ని తిరుపతికి తరలిస్తే వ్యాపారస్తులతో పాటు ఉద్యోగులు ఇబ్బందులు పడతారని వివరించారు. విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కమర్షియల్ టాక్స్ కార్యాలయాన్ని తిరుపతికి తరలించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యోగుల సంఘం వినతిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

# జిల్లా ఫుట్బాల్ సెలక్షన్ లో సాయి కిషోర్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపిక

**పలమనేరు జూలై 10( మనసులోమాట)**

ఇంటర్ డిస్టిక్ ఫుట్బాల్ సెలక్షన్స్ బాలుర విభాగంలో సాయి కిషోర్ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్నఇద్దరూ విద్యార్థులు డిస్టిక్ మీట్ కి సెలెక్ట్ అవడం జరిగిందన్నారు. సెలెక్ట్ అయిన విద్యార్థులు ఈనెల 11, 12, 13,వ తేదీలో మదనపల్లిలో జరిగే ఏపీ ఇంటర్ డిస్టిక్ ఫుట్బాల్ పోటీలలో పాల్గొంటారని కళాశాల కరస్పాండెంట్ కే. కిషోర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సెలెక్ట్ అయిన ప్లేయర్



బద్రీ నారాయణ, కృష్ణ చైతన్య ఇద్దరి విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా అధ్యాపక అధ్యాపక బృందం పీడీలు కూడా శుభాకాంక్షలు తెలియజేశారు.

# నిమ్మ తోటల్లో పూతపై రైతులు అప్రమత్తం

**బాలాయపల్లి (మనుసులో మాట):**

నిమ్మ తోటలలో పూత రాలకుండా ఉండేందుకు రైతులు అప్రమత్తంగా ఉండాలి కృష నిమ్మ సాగులో అనుసరించాల్సిన ఆధునిక యాజమాన్య పద్ధతు లపై రైతులు పాటించాలి నిమ్మ పూతను నియంత్రించడం ద్వారా అధిక ధరలు ఉన్న సమయంలో పంటను మార్కెట్‌కు తీసుకువచ్చి మంచి ఆదాయం పొందవచ్చు. ఇందుకోసం జూన్, జులై నెలలో జిబ్బెరలిక్ ఆమ్లం (GA□) 1 గ్రాము/20 లీటర్ల నీటికి (50 ppm) కలిపి పిచికారీ చేయాలి.అలాగే సెప్టెంబర్ నెలలో సైకోసిల్ 2 మిల్లీలీటర్లు/లీటర్ నీటికి (1000 ppm), అక్టోబర్ నెలలో పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు/లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయడం ద్వా రా పూత నియంత్రణ సాధ్యమవు



తుందని తెలిపారు. ఈ విధానాలను పాటిస్తే వేసవి కాలంలో అధిక ధరలు ఉన్న సమయంలో మంచి దిగుబడి, అధిక ఆదాయం పొందే అవకాశం ఉంటుందని రైతులకు పాటించాలన్నారు.

# భక్తుల పాలిట కొంగు బంగారం మానసా దేవి..!

- 12వ వార్షికోత్సవాల్లో ఆధ్యాత్మిక వైభవం..
- అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రత్యేక పూజలు
- సకాలంలో వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్న ఎమ్మెల్యే

**వరికుంటపాడు జూలై 10 (మనసులో మాట):**



నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో వెలసిన శ్రీ మానసా దేవి అమ్మవారి 12వ వార్షికోత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. నాగదేవతల రూపిణిగా, భక్తుల పాలిట కొంగు బంగారంగా కొలిచే మానసా దేవి అమ్మవారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు, మండపారాధనలు, సర్వతోభద్ర ఆరాధనలు, 108 కలశాలతో పవిత్ర జలావాహనం, యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ఠ, గణపతి హోమం, మానసా దేవి హోమం, సౌర హోమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. సాయంత్రం పంచసూక్త, ప్రాయశ్చిత్త, చతుర్వేద, రుద్ర, వాస్తు హోమాలతో ఆలయ ప్రాంగణం వేదమంత్రాల నినాదాలతో మార్మోగింది. ఈ మహోత్సవాల్లో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, టీడీపీ మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు వారికి పూర్ణకుంభ స్వాగతం పలికి ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, సకాలంలో వర్షాలు కురిసి రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రతి ఇంటా ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్, చంద్ర మధుసూదన్ రావు, జడ్పీటీసీ రావెళ్ల నాగేంద్ర, సొసైటీ అధ్యక్షుడు గుర్రం గోపిలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. చల్లా వంశస్థుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలకు వేలాదిమంది భక్తులు హాజరవుతుండగా, వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పూలతో, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించిన ఆలయం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. భక్తులందరికీ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. మానసా దేవి అమ్మవారి మహిమను చాటే ఈ వార్షికోత్సవాలు వరికుంటపాడు మండలంలో ఆధ్యాత్మిక శోభను మరింత పెంచాయని భక్తులు పేర్కొంటున్నారు.

# రైతులకు గుడ్ న్యూస్..! - సొసైటీలో యూరియా అందుబాటు

- 24 గ్రామ పంచాయతీల రైతులకు 18 టన్నుల యూరియా నిల్వలు
- ఆధార్, ఈ-కేవైసీతో వెంటనే పొందండి
- సొసైటీ చైర్మన్ గుర్రం గోపి

**వరికుంటపాడు, జూలై 10 (మనసులో మాట):**



ఖరీఫ్ సాగు జోరందుకున్న నేపథ్యంలో వరికుంటపాడు మండల రైతులకు ఊరటనిచ్చే శుభవార్త అందింది. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) కార్యాలయంలో రైతులకు అవసరమైన 18 టన్నుల యూరియా నిల్వలు అందుబాటులోకి వచ్చినట్లు సొసైటీ సీఈవో రత్తయ్య, సొసైటీ అధ్యక్షుడు గోపి తెలిపారు. మండలంలోని 24 గ్రామ పంచాయతీల పరిధిలోని రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని యూరియాను అందుబాటులో ఉంచినట్లు వారు వెల్లడించారు. రైతులు తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకుని ఈకేవైసీ పూర్తి చేసుకుని సొసైటీ కార్యాలయానికి రావాలని సూచించారు. అర్హత కలిగిన రైతులు సొసైటీ సిబ్బందిని సంప్రదించి, నిబంధనల ప్రకారం యూరియాను పొందవచ్చని తెలిపారు. సాగు సీజన్‌లో ఎరువుల కొరత లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. వ్యవసాయ పనులు ఊపందుకున్న ఈ తరుణంలో యూరియా అందుబాటులోకి రావడంతో మండల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఎంబీఏ స్కాలర్ రాజేంద్ర ప్రసాద్ కు వైవీయూ - డాక్టరేట్

**కడప, మనసులో మాట,జూలై 10:**



యోగి వేమన విశ్వవిద్యాలయం బిజినెస్ మేనేజ్మెంట్ విభాగ పరిశోధక విద్యార్థి రాజేంద్ర ప్రసాద్ కదిరి కి వైవియూ డాక్టరేట్ (పీహెచ్.డి. పట్టా) ను ప్రకటించింది. రాజేంద్ర ప్రసాద్ కదిరి వైవియూ బిజినెస్ అండ్ మేనేజ్మెంట్ విభాగ ప్రొఫెసర్ వై. సుబ్బరాయుడు, పర్యవేక్షణలో "హై ఫ్రీక్వెన్సీ ట్రేడింగ్ భారత స్టాక్ మార్కెట్లపై ప్రభావం" అనే అంశంపై పరిశోధన నిర్వహించి సిద్ధాంత గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి మార్గదర్శకాల మేరకు నియమితులైన పరీక్షకుల బోర్డు, వైవాపోస్ కమిటీ సిఫారసుల ఆధారంగా రాజేంద్రప్రసాద్ డాక్టరేట్ పట్టాకు అర్హులని నిర్ధారించింది. ఈ మేరకు యోగి వేమన విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య కె.ఎస్.వి. కృష్ణారావు పీహెచ్.డి. నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. రాజేంద్ర ప్రసాద్ రాసిన పరిశోధన పత్రాలు పలు జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. డాక్టరేట్ పట్టా సాధించిన సందర్భంగా విశ్వవిద్యాలయ అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, మిత్రులు రాజేంద్ర ప్రసాద్ ను

# దేశ భాషలంటే తెలుగే లెస్సు: రిజిస్టరర్ ఇంద్ర ప్రీత్ సింగ్ కోహ్లీ

**ఏర్పేడు, జూలై 10 (మనసులో మాట) :**




భారతీయ విజ్ఞాన శిక్షణ మరియు పరిశోధనా సంస్థ (ఐఐఎస్ఈఆర్) తిరుపతిలో నిర్వహించిన ఏడవ స్నాతకోత్సవంలో ఆంధ్రప్రదేశ్ మాజీ అండర్ సెక్రటరీ శ్రీ అందిరెడ్డి సింగ్ చేసిన ధన్యవాద ప్రసంగం విశేషంగా ఆకట్టుకుంది. ఆయన ఆంగ్లం, హిందీతో పాటు తెలుగులోనూ ప్రసంగించి సభికుల ప్రశంసలు అందుకున్నారు. తెలుగు భాషపై తనకున్న అభిమానం వ్యక్తం చేసిన అందిరెడ్డి, ఆంధ్రప్రదేశ్ తనకు అందించిన అవకాశాలను స్మరించుకున్నారు. ప్రభుత్వ సేవలో వివిధ బాధ్యతలు నిర్వహించిన అనుభవాన్ని పంచుకుంటూ, ప్రజలతో మాతృభాషలో మాట్లాడటం ప్రత్యేక అనుభూతి నిచ్చిందన్నారు. కార్యక్రమం చివరలో ఆయన చేసిన తెలుగు ప్రసంగానికి సభికులు ఘనంగా చప్పట్లతో అభినందనలు తెలిపారు. విద్య అనేది ఉద్యోగాలకే పరిమితం కాకుండా దేశాభివృద్ధికి దోహదపడే సాధనంగా మారాలని అన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు, అధ్యాపకులు, సంస్థకు మంచి పేరు తీసుకురావడంతో పాటు నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావంతో జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తెలుగు సహా మాతృభాషల పట్ల గౌరవం పెంపొందించుకోవాలని కూడా ఆయన సూచించారు.

# ధర్మవరంలో నేత్రదానానికి విశేష స్పందన రావడం సంతోషదాయకం

- రెడ్ క్రాస్ కమిటీ మెంబర్ డాక్టర్ సంకారపు నర్సింలు.

**ధర్మవరం జులై 9 (మనసులో మాట)**




ధర్మవరంలో నేత్రదానానికి విశేష స్పందన రావడం సంతోషాదాయకమని రెడ్ క్రాస్ కమిటీ మెంబర్, కుల అయ్యప్ప నేత్రదాన సేకరణ కేంద్రం డాక్టర్ సంకారపు నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేత్ర దానాలు పరంపరంగా కొనసాగుతున్నాయని ఇటీవల శాంతినగర్ లో గత రెండు రోజుల్లో వరుసగా సూర్యానారాయణ పేరుగల ఇద్దరు వ్యక్తులు నేత్రదానం చేయడం జరిగిందన్నారు. ఈ నేత్రాలను విశ్వదేపా సేవా సంఘం వారు ప్రోత్సహించడం జరిగిందని అదేవిధంగా మరసటి రోజు నాగరత్నమ్మ అనే మహిళ నేత్రాలను సేకరించడం జరిగిందని తెలిపారు. వీరిని యువర్ ఫౌండేషన్ వారు ప్రోత్సహించడం జరిగిందని తెలిపారు. ఈ విజయం వెనుక నేత్రదానం పట్ల ప్రజల్లో పెరిగిన అవగాహన, స్వచ్ఛంద సంస్థల యొక్క కృషి అభినందనీయమని తెలిపారు. అందుకు వివిధ రకములైన మీడియా సహకారం కూడా ప్రాముఖ్యతతో కీలకపాత్ర వహించడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. ధర్మవరం పట్టణంతో పాటు అనంతపురం జిల్లా సత్యసాయి జిల్లాలో నేత్రదానంలో ప్రధమ స్థానంలో ఉండుట మరింత గర్వకారణమని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే హామీతో ఆమందూరు బీసీ కాలనీ వాసులకు ఊరట



**ఏర్పేడు, జూలై 10: (మనసులో మాట)**

ఏర్పేడు మండలం ఆమందూరు పంచాయతీ బీసీ కాలనీలో ఎస్ఎస్ కెనాల్ పైప్‌లైన్ నిర్మాణంలో భాగంగా మూడు ఇళ్లు తొలగించాల్సి వస్తుండటంతో బాధిత గ్రామస్తులు ఉదయం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డిని కలిసి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామస్తుల సమస్యను విన్న ఎమ్మెల్యే, ఇళ్లు కోల్పోయే ప్రతి కుటుంబానికి మూడు సెంట్ల స్థలం కేటాయించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే మెఘా సంస్థతో మాట్లాడి వారికి కొత్త ఇళ్లు నిర్మించి ఇచ్చేలా ఏర్పాటు చేస్తామని భరోసా కల్పించారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఏర్పేడు తహసీల్దార్ రాజశేఖర్, మండల టీడీపీ అధ్యక్షుడు పేరం నాగరాజ నాయుడు సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులతో మాట్లాడారు. ఎమ్మెల్యే ఇచ్చిన హామీలను వారికి వివరించి, మూడు సెంట్ల స్థలం కేటాయించడంతో పాటు మెఘా సంస్థ ద్వారా ఇళ్లు నిర్మించేలా చర్యలు చేపడతామని తెలిపారు. దీనికి గ్రామస్తులు సానుకూలంగా స్పందించి, సమస్య పరిష్కారానికి చొరవ చూపిన ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గుణ యాదవ్, కేకే రమణ, రాచేటి సుబ్రహ్మణ్యం, కేశినేని సుబ్రహ్మణ్యం, వై. మనోహర్ నాయుడు, సర్వేయర్‌తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# 11 కేవి విద్యుత్ స్థంభంను ఢీ కొన్న ప్రైవేట్ పాఠశాలల బస్సు

- డ్రైవర్ తో పాటు 15 మంది విద్యార్థులకు తృటిలో తప్పిన ప్రమాదం

**లక్కిరెడ్డిపల్లి జూలై ,10 (మనసులో మాట):**



మండలంలోని నల్లందానగర్లో ని ఎంపీపీ సుదర్శన్ రెడ్డి నివాసం సమీపంలో శుక్రవారం సాయంత్రం 11 కేవి విద్యుత్ స్థంభం ను ప్రైవేట్ పాఠశాలల బస్సు ఢీకొనడంతో పెను ప్రమాదం తప్పింది. అందులో ప్రయాణిస్తున్న డ్రైవర్తోపాటు 15 మంది విద్యార్థులు తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడడంతో స్థానికులు, పాఠశాల యాజమాన్యం ఊపిరి పిలుచుకుంది. రోడ్డుపై ఉన్న 11 కెవి విద్యుత్ స్తంభం ను ఓ ప్రయివేట్ పాఠశాల కు చెందిన బస్సు రివర్స్ తీసుకునే సందర్భంలో డ్రైవర్ నిర్లక్ష్యంతో 11 కెవి విద్యుత్ స్తంభం ఢీకొనడంతో స్తంభం పూర్తిగా విరిగిపోయి వంగిపోయింది. ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఉండడం తో ఒక్కసారిగా కరెంటు సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో ప్రమాదం తప్పింది. విద్యుత్ స్తంభాలకు పైన ఉన్న 11 కెవి వైర్లు కాస్త గట్టిగా ఉండడంతో స్తంభం విరిగినా బస్సుపై పడకుండా వైర్ల మీద నిలవడంతో పెను ప్రమాదం నుంచి విద్యార్థులు, డ్రైవర్, బస్సు బయట పడింది. సమాచారం తెలుసుకున్న విద్యుత్ శాఖ సంబంధించిన ఏఈ హరినాథ్ సంఘటన స్థలం కు చేరుకుని విరిగిన విద్యుత్ స్తంభాన్ని పునరుద్ధరించే పనిలో నిమగ్నమయ్యారు. ఏది ఏమైనా కాలం చెల్లిన ప్రైవేటు స్కూల్ బస్సులు లో విద్యార్థుల ప్రాణాలు భద్రత సురక్షితమేనా అని పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమానికి ప్రజలు సహకరించాలి



- గడువు ముగియడానికి నాలుగు రోజులే అప్రమత్తంగా ఉండండి
- తహసీల్దార్ వెంకటేశ్వర్లు

**రామాపురం జూలై 10 మనసులో మాట :**

రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమానికి రామాపురం మండల ప్రజలు పూర్తి సహకారం అందించాలని తహసీల్దార్ వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం రామాపురం మండలం నల్లగుట్టపల్లి గ్రామపంచాయతీ పరిధిలో బీఎల్ఓలు నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ కార్యక్రమానికి గడువు ముగియడానికి మరో నాలుగు రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జూలై 11వ తేదీలోపు ఎస్ఐఆర్ ఫారాలను పూర్తిగా నింపి బీఎల్ఓలకు అందజేయాలని అధికారులకు సూచించారు.అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, ఇంటి వద్దకు వచ్చే బీఎల్ఓలు, ఇతర అధికారులకు అవసరమైన పత్రాలను అందజేసి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. గ్రామాల్లో నివసిస్తున్న వారితో పాటు ఇతర ప్రాంతాల్లో ఉన్న కుటుంబ సభ్యులు, బంధువులకు కూడా సమాచారం అందించి గడువులోపు ఫారాలు సమర్పించేలా చూడాలని సూచించారు.ఈ నెల 14వ తేదీ ఎస్ఐఆర్ కార్యక్రమానికి చివరి తేదీ కావడంతో ప్రతి ఓటరు తమ ఓటరు వివరాలను ఒకసారి పరిశీలించుకుని, అవసరమైన ఫారాలను తప్పనిసరిగా సమర్పించాలని తెలిపారు. ఓటు హక్కు ప్రతి పౌరుడికి అత్యంత విలువైన హక్కు కాబట్టి ఎవరూ నిర్లక్ష్యం చేయకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎస్ఐఆర్ ఫారాలను సమర్పించని వారి పేర్లు డ్రాప్ లిస్టులో కూడా ఉండదని, అందువల్ల ప్రతి అర్హత కలిగిన ఓటరు గడువులోపు ప్రక్రియను పూర్తి చేసి అధికారులకు సహకరించాలని తహసీల్దార్ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.

# రెండు రోజుల్లో ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేయాలి





## ప్రత్యేక అధికారి జనార్ధన్‌రావు ఆదేశం

**ముదిగుబ్బ, జూలై 10:(మనసులో మాట)**

మండలంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని వేగవంతం చేసి, మిగిలిన నమోదు ప్రక్రియను రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని ప్రత్యేక అధికారి జనార్ధన్‌రావు బీఎల్‌వోలకు ఆదేశించారు. శుక్రవారం ఆయన ముదిగుబ్బ పట్టణంలోని 70, 60, 61 బూత్‌లతో పాటు కొడవండ్లపల్లి పంచాయతీ పరిధిలోని 37, 39 బూత్‌లు, మర్తాడు గ్రామంలోని 43, 44 బూత్‌లను సందర్శించి ఇంటింటి ధృవీకరణ, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, నమోదు పురోగతిని పరిశీలించారు. అర్హులైన ప్రతి ఓటరిని చేరుకుని గడువులోగా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని బీఎల్‌వోలకు సూచించారు. మండలంలో ఇప్పటివరకు 73.72 శాతం ఎస్ఐఆర్ నమోదు పూర్తయిందని అధికారులు తెలిపారు. గడువు సమీపిస్తున్న నేపథ్యంలో మిగిలిన పనులను వేగవంతం చేసి నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని ప్రత్యేక అధికారి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ హాజీ వలి, పంచాయతీరాజ్ డిప్యూటీ ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంఈఓ1 వెంకటాచలపతి, ముదిగుబ్బ టీడీపీ మండల కన్వీనర్ తుమ్మల మనోహర్, బీఎల్‌వోలు పాల్గొన్నారు. అనంతరం జరిగిన పర్యటనలో జానగాని శివయ్య, గంగాధర్, వీరన్నరప్ప, హరి రాయల్, ప్రభాకర్, అంకె శంకర్, అంకె కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియను వేగవంతం చేయాలి




- పుంగనూరు వీఆర్వో చంద్రశేఖర్ రెడ్డి

**కల్లూరు,జూలై 10, (మనసులో మాట) :**

వెల్డన్ ...గుడ్ జాబ్ సర్ ప్రక్రియను చాలా చక్కగా వేగవంతంగా చేస్తున్నారు. జిల్లాలో మొదట స్థానం రావడం అభినందనీయం. ఇంకా ఇదే స్ఫూర్తితో ప్రక్రియ ను పూర్తి చేయాలని పుంగనూరు నియోజకవర్గ వీఆర్వో చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలంలో శుక్రవారం వీఆర్వో విస్తృతంగా పర్యటించారు.మండలంలో సర్ ప్రక్రియ గురించి క్షేత్రస్థాయిలో పరిశీలించి ఓటర్లతో, బిఎల్ఓ లతో చర్చించారు.మండల ప్రత్యేక అధికారి సుమతి.. కల్లూరు,పులిచెర్లలో సర్ ప్రక్రియను పరిశీలించారు.. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జయసింహ, ఏ ఎస్ ఓ శ్రీనివాసులు,సీనియర్ అసిస్టెంట్ ముబారక్,బి ఎల్ వోలు పాల్గొన్నారు.

# కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన సమయం లోపు ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పూర్తి చేయాలి

- జే సి ఆర్. గోవిందరావు

**తిరుపతి బ్యూరో, జూలై 10 (మనసులో మాట):**



కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన సమయం లోపు ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు ఆదేశించారు.ఎస్ఐఆర్ కార్యక్రమం లో భాగంగా గురువారం తిరుపతి పట్టణంలో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ విధానాన్ని జాయింట్ కలెక్టరేట్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ తిరుపతి పట్టణం మధురా నగర్, నెహ్రూ స్ట్రీట్, రాజీవ్ నగర్, ఖాదీ కాలనీ, ప్రకాశం రోడ్, పట్నూల్ స్ట్రీట్, ఐ ఎస్ మహల్ రోడ్, ఎల్ ఐ సి రోడ్ ల పరిధిలోని పోలింగ్ స్టేషన్ ల వారీగా ఉన్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి, బిఎల్ఓ లకు, సూపర్వైజర్ లకు దిశా నిర్దేశం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన కాలం లోపు ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.

# ప్రపంచ జనాభా దినోత్సవానికి పోస్టర్ల విడుదల



**తిరుపతి బ్యూరో, జులై 10 (మనసులో మాట):**

ప్రపంచ జనాభా దినోత్స వాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ బ్యానర్లు, పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 11వ తేదీ నుండి 18వ తేదీ వరకు అన్ని ఉప కేంద్రాలు, సచివాలయాలు, విలేజ్ హెల్త్ క్లినిక్ లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ర్యాలీలు, అవగాహన సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. 2026 సంవత్సరానికి ప్రభుత్వం నిర్దేశించిన "పిల్లల మధ్య యడం ఆరోగ్యకరమైన కుటుంబానికి ఆధారం " "పిల్లల మధ్య సరైన ఎడం పాటిద్దాం ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన కుటుంబాన్ని నిర్మిద్దాం" అనే నినాదాలతో ప్రజలలో విస్తృత ప్రచారం చేయాలని, కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతులపై దంపతులకు పూర్తి అవగాహన కల్పించాలని కోరారు.నూతనంగా అందుబాటులోకి వచ్చిన ఛాయా నోటి మాత్రలు ,అంతర ఇంజక్షన్లు, ఈసీ పిల్స్ మొదలగు వాటిపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించి అర్హులైన దంపతులచే వాటిని వాడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు, డిప్యూటీ డెమో, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పల్లె పండుగ–2.0లో భాగంగా రూ.97 లక్షలతో తారు రోడ్ల ప్రారంభం

**ఏర్పేడు, జూలై 10 (మనసులో మాట) :**



ఏర్పేడు మండలం మాధవమాల గ్రామ పరిధిలో 'పల్లె పండుగ-2.0' కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన రెండు తారు రోడ్లను ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రారంభించారు. మాధవమాల రోడ్డు నుంచి చుండికండ్రిగ గ్రామం వరకు రూ.50 లక్షల వ్యయంతో నిర్మించిన తారు రహదారితో పాటు, పీఎస్ రోడ్డు నుంచి ఇసుకతాగేలి గ్రామం వరకు రూ.47 లక్షలతో నిర్మించిన మరో తారు రోడ్డును ప్రజలకు అంకితం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం వేగంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు తన వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పేరం నాగరాజ నాయుడు, సీనియర్ నాయకుడు పేరం ధనంజయులు నాయుడు, గ్రంథాలయ చైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి, శివశంకర్ రెడ్డి, సూరి నాయుడు, మోహన్ నాయుడు, బాబు నాయుడు, మహేష్ రెడ్డి, పరశురామేశ్వరస్వామి ఆలయ చైర్మన్ బత్తల గిరి నాయుడు, గాలి కృష్ణవేణి, హంస, కుమారస్వామి, రవి నాయుడు, చంద్ర రెడ్డి తదితరులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గంగలపూడి రైతులకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఏఈకి సీపీఐ వినతి



**శ్రీకాళహస్తి రూరల్, జూలై 10 (మనసులో మాట) :**
శ్రీకాళహస్తి మండలం గంగలపూడి గ్రామానికి చెందిన సుమారు 30 మంది రైతులకు విద్యుత్ సరఫరా పునరుద్ధరించి సాగునీటి సౌకర్యం కల్పించాలని సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు విద్యుత్ శాఖ ఏఈ కరిముల్లాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మించల శివకుమార్ మాట్లాడుతూ, విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో గత ఐదు నెలలుగా రైతులు పంటలు సాగు చేయలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పంట భూములు బీడు భూములుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు న్యాయం జరిగేలా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏ. బాలరాజయ్య, వెంకటసుబ్బయ్య, రాజా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నాయుడుచెరువుకండ్రిగలో 'జనబాట '



**బాలాయపల్లి (మనుసులో మాట):**
మండలంలోని నాయుడు చెరువుకండ్రిగ గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో " జనబాట "కార్యక్ర మాన్ని విద్యుత్ శాఖ ఏ ఈ ఏడుకొండలు ఆధ్వ ర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యత్ శాఖ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం ప్రజలతో నేరుగా మాట్లాడి విద్యుత్ సరఫరా, బిల్లు లు, మీటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, లో వోల్టేజ్ తదితర సమస్యలపై వినియోగదారులను అడిగి తెలుసుకు న్నారు. గ్రామస్థులు విద్యుత్ సమస్యలను అధికా రుల దృష్టికి తీసుకువచ్చారు,వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. విద్యుత్ వినియోగంలో భద్రతా నిబంధనలు పాటిం చాలన్నారు, విద్యుత్ ప్రమాదాలపై ప్రజలు అప్రమ త్తంగా ఉండాలన్నారు.రైతులు వ్యవసాయ పోలాల కు అడవి పందులకు కరెంటు తీయకూడదని తెలిపారు.ప్రజలు కరెంటుతో నిర్లక్ష్యం చేయకూడదని హేచ్చారించారు.విద్యుత్తు తీగలకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎల్ ఎం సుధీర్ రెడ్డి, ఎండి ఆలీ, జేఎల్ఎం ఏకాంబరం, సుబ్రహ్మణ్యం, శ్రావణ్,చెంగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ నరసయ్య గ్రామస్థులు, పాల్గొన్నారు.

# ఐఐఎస్ఈఆర్ తిరుపతిలో ఘనంగా 7వ వార్షికోత్సవం







- **ఉత్తీర్ణులకు పట్టాలు, ప్రతిభావంతులకు బంగారు, వెండి పతకాలు**

**ఏర్పేడు, జూలై 10 (మనసులో మాట) :**
తిరుపతిలోని ఐఐఎస్ఈఆర్ (IISER)లో 7వ వార్షికోత్సవం సందర్భంగా కాన్వొకేషన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2026లో ఉత్తీర్ణులైన విద్యార్థినీ, విద్యార్థులకు ముఖ్య అతిథి నేషనల్ సెక్యూరిటీ అడ్వైజరీ బోర్డు మాజీ చైర్మన్ సతీష్ రెడ్డి, ఐఐఎస్ఈఆర్ డైరెక్టర్ డాక్టర్ శాంతను భట్టాచార్య చేతుల మీదుగా డిగ్రీ సర్టిఫికెట్లు అందజేశారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు, వెండి పతకాలు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ శాంతను భట్టాచార్య, మాజీ చైర్మన్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ, ఐఐఎస్ఈఆర్ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనా నైపుణ్యాలను పెంపొందించి ఉన్నత శిఖరాలకు చేర్చే సంస్థగా నిలుస్తోందని తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థులు తమ పరిశోధనల ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల ఉన్నత విద్య, పరిశోధనలకు అందిస్తున్న పథకాలు, బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను మరింత మెరుగుపరచి దేశాభివృద్ధికి తోడ్పడే పరిశోధనలు కొనసాగించాలని సూచించారు.

# టీడీపీలో చేరిన వైసీపీ కీలక నేత అక్కెం బుజ్జిరెడ్డి



- **100 కుటుంబాలతో పార్టీలో చేరిక**

**నెల్లూరు, ప్రతినిధి, జూలై 10, మనసులో మాట:**
సర్వేపల్లి నియోజకవర్గం లోని పొదలకూరు మండలం బిరదవోలు పంచాయతీకి చెందిన వైసీపీ కీలక నేత అక్కెం బుజ్జిరెడ్డి తన అనుచరులు, సుమారు 100 కుటుంబాలతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. మరో 250 కుటుంబాలు కూడా టీడీపీకి సంఘీభావం ప్రకటించినట్లు వెల్లడించారు. నెల్లూరులోని వేదాయపాళెం కార్యాలయం లో నిర్వహించిన కార్యక్రమంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అక్కెం బుజ్జిరెడ్డి, ఆయన అనుచరులను పార్టీలోకి ఆహ్వానించి కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిలో అక్కెం రాకేష్ రెడ్డి, చేవూరు వెంకట కృష్ణయ్య, గండవరపు పెంచలయ్య, కైతేపల్లి మస్తానయ్య, బడుగు కృష్ణయ్య, శేషం అంకయ్య, కైతేపల్లి మీరయ్య, రావుల అంకయ్య, గుమ్మళ్ల పెంచలయ్య తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ, 2019కు ముందు టీడీపీలో కీలకంగా పనిచేసిన అక్కెం బుజ్జిరెడ్డి తిరిగి సొంత గూటికి చేరడం ఆనందంగా ఉందన్నారు. పొదలకూరు మండలం గతంలో అభివృద్ధికి దూరంగా ఉండేదని, రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే ఉపయోగించుకున్నారని విమర్శించారు. తాను ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో కండలేరు ఎడమ కాలువకు ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేసి సాగునీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రస్తుతం కండలేరు జలాశయంలో నీటిమట్టం తగ్గినా లిఫ్ట్ ద్వారా రైతులకు సాగునీరు అందుతోందన్నారు. అలాగే సోమశిల దక్షిణ కాలువపై సైఫన్ నిర్మించి మండలానికి నీరు తీసుకొచ్చామని, మిగిలిన పనులు పూర్తి చేసి మరో మూడు గ్రామాలకు కూడా నీరు అందించడమే లక్ష్యమని చెప్పారు. నిమ్మకాయల మార్కెట్‌లో రోడ్లు, కొత్త దుకాణాలు నిర్మించి రైతులకు సౌకర్యాలు కల్పించామని, సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని అన్ని వసతులతో అభివృద్ధి చేసి ప్రస్తుతం డయాలసిస్ యూనిట్ కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. ఏడు మండలాల ప్రజలకు సేవలందిస్తున్న డయాలసిస్ కేంద్రానికి ప్రత్యేక భవనం నిర్మించేందుకు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. 30 పంచాయతీలకు మినరల్ వాటర్ అందించేందుకు గతంలో ఏర్పాటు చేసిన ప్లాంట్‌ను వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించిన ఆయన, అదానీ కృష్ణపట్నం పోర్టు సహకారంతో ఆ ప్లాంట్‌ను పునరుద్ధరించే ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. అన్న క్యాంటీన్లను గత ప్రభుత్వం మూసివేసిందని, ఇప్పటికే ముత్తుకూరులో తిరిగి ప్రారంభించామని, పొదలకూరులో కూడా పునరుద్ధరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కాకాణి రమణారెడ్డి పేరుతో ఉన్న స్టేడియాన్ని కూడా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. పొదలకూరు మండల ప్రజలు గతంలో ఎవరి పాలనలో అభివృద్ధి జరిగిందో ఆలోచించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అభివృద్ధికి మద్దతుగా నిలవాలని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పిలుపునిచ్చారు.

# పంగూరులో అంబేద్కర్ విగ్రహానికి గ్రామస్తుల ఆమోదం

**ఏర్పేడు, జూలై 10 (మనసులో మాట) :**

ఏర్పేడు మండలం పంగూరు గ్రామ హరిజనవాడలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠకు ఏర్పడిన అడ్డంకులు తొలగిపోయాయి. గ్రామస్తుల విజ్ఞప్తిపై స్పందించిన జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్, మండల తహసిల్దార్ రాజశేఖర్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. తహసిల్దార్ ఆదేశాల మేరకు డిప్యూటీ ఎమ్మార్వో, రెవెన్యూ అధికారులు గ్రామంలో ప్రజలతో సమావేశమై చర్చించారు. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ఎలాంటి అభ్యంతరాలు లేకుండా గ్రామస్థులంతా ఏకాభిప్రాయానికి వచ్చి, విగ్రహ ప్రతిష్ఠకు పూర్తి సహకారం అందించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ జనరల్ సెక్రటరీ కే. శ్రీనివాసులు, న్యాయవాదులు కొప్పల సుబ్రహ్మణ్యం, పుట్టా గణేష్, రెవెన్యూ సిబ్బంది, దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## 12, 13న ఒంటేరు రవిబాబు నెల్లూరు పర్యటన



**నెల్లూరు, ప్రతినిధి, జూలై 10, మనసులో మాట:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్ ఒంటేరు రవిబాబు ఈ నెల 12, 13 తేదీల్లో జిల్లాలో పర్యటించనున్నట్లు కలెక్టర్ హిమాన్షు శుక్ల ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పర్యటనలో భాగంగా జూలై 12వ తేదీ ఆదివారం సాయంత్రం నెల్లూరుకు చేరుకోనున్నారు. జూలై 13వ తేదీన జిల్లాలోని పలు ప్రభుత్వ శాఖలు, కార్యాలయాలను సందర్శించి తనిఖీలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం2005 అమలవుతున్న తీరు, ప్రజలకు సమాచారం అందించే విధానం, దరఖాస్తుల పరిష్కారం, రికార్డుల నిర్వహణ, చట్టంలోని నిబంధనల అమలును క్షేత్రస్థాయిలో పరిశీలన చేయనున్నారు.

## తొట్టంబేడులో ట్రాక్టర్ బోల్తా.. ఒకరు మృతి, 9 మందికి గాయాలు



**తొట్టంబేడు, జూలై 10 (మనసులో మాట) :**

తొట్టంబేడు మండలం రౌతు సూరమాల గ్రామ సమీపంలో ట్రాక్టర్ బోల్తాపడిన ఘటనలో ఒకరు మృతి చెందగా, 9 మంది గాయపడ్డారు. స్థానికుల సమాచారం మేరకు గూడూరులో శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతురాలు గూడూరుకు చెందిన ఆదెమ్మగా గుర్తించారు. గాయపడిన వారిలో ఇద్దరు చిన్నారులకు స్వల్ప గాయాలు కాగా, మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. క్షతగాత్రులను స్థానికులు వెంటనే శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదానికి అతివేగం, సాంకేతిక లోపం లేదా ఇతర కారణాలేమైనా ఉన్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో రౌతు సూరమాల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.





# 107 పోలింగ్ కేంద్రంలో ఓటు చైతన్యం

**రైల్వే కోడూరు జూలై 10 మనసులో మాట:**

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండల పరిధిలోని ఉప్పరపల్లి 107వ పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటర్ల గుర్తింపు, పునరుద్ధరణ ప్రక్రియ వేగంగా సాగుతోంది. శుక్రవారం ఇక్కడ కొనసాగుతున్న ప్రత్యేక సర్వే (సర్) కార్యక్రమంలో వైసిపి రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షుడు, డిఆర్ యుసిసి సభ్యుడు తల్లెం భరత్ కుమార్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు మాదినేని వెంకటరెడ్డి పాల్గొని క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఓటు హక్కుపై ప్రజల్లో చైతన్యం నింపేందుకు, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ధ్యేయంగా నాయకులు ఇక్కడ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఉప్పరపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గత కొద్దిరోజులుగా ఓటర్ల సర్వేపై ముమ్మరంగా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వే ప్రక్రియ ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతుంది, ఎన్యూమరేషన్ పత్రాలను లోపాలు లేకుండా ఎలా పూరించాలి అనే అంశాలపై ఓటర్లకు పూర్తిస్థాయిలో వివరించారు. పూరించిన పత్రాలను స్థానిక బూత్ లెవెల్ అధికారులకు (బిఎల్ఓ) అందజేసి, ఆన్‌లైన్ ద్వారా ఓట్లను పునరుద్ధరించుకోవాలని సూచించారు. భవిష్యత్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చేయడమే తమ సమిష్టి కృషీ అని స్పష్టం చేశారు. నాయకులు స్వయంగా వీధుల్లోకి వచ్చి అవగాహన కల్పిస్తుండటంతో ఓటర్లలో మంచి స్పందన కనిపిస్తోంది. ఈ కార్యక్రమంలో బూత్ లెవెల్ ఏజెంట్లు (బిఎల్ఏలు), బిఎల్ఓలు మరియు స్థానిక గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పులివెందులలో వైఎస్ జగన్‌ను కలిసిన తల్లెం భరత్ కుమార్ రెడ్డి

**రైల్వే కోడూరు జూలై 10 మనసులో మాట:**

కడప జిల్లా పులివెందుల పర్యటనలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని పార్టీ రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షుడు, డిఆర్ యుసిసి సభ్యుడు తల్లెం భరత్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పులివెందులలోని క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో ప్రస్తుత రాజకీయ, క్షేత్రస్థాయి పరిణామాలపై చర్చ సాగింది. ముఖ్యంగా ప్రస్తుతం కొనసాగుతున్న ఓటర్ల సర్వే ప్రక్రియపై జగన్ ఆరా తీయగా, భరత్ కుమార్ రెడ్డి క్షేత్రస్థాయి వాస్తవాలను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఓటర్ల సర్వే అత్యంత పారదర్శకంగా సాగుతోందని అధినేతకు వివరించినట్లు తెలిపారు. పార్టీకి చెందిన బూత్ లెవెల్ ఏజెంట్లు (బిఎల్ఏలు) నిరంతరం అన్ని వార్డుల్లో పర్యటిస్తూ ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నారని చెప్పారు. ఎక్కడా, ఏ ఒక్క అర్హుడైన ఓటరుకు నష్టం జరగకుండా, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ప్రతి ఓటును సక్రమంగా నమోదు చేయించేందుకు సమిష్టిగా కృషి చేస్తున్నామని వివరించారు. బిఎల్ఏలకు ఏవైనా సాంకేతిక లేదా ఇతర సమస్యలు ఎదురైతే తానే స్వయంగా రంగంలోకి దిగి వాటిని పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఓట్ల నమోదు ప్రక్రియలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ చురుకైన పురోగతి పట్ల వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్ర సంతోషం వ్యక్తం చేస్తూ, భరత్ కుమార్ రెడ్డి బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. క్షేత్రస్థాయిలో బూత్ కమిటీల బలోపేతమే లక్ష్యంగా ఈ భేటీ సాగినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

